APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 09 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 69 | పేజీలు : 12 | వెల : 5/-



సింగరేణి సంస్థను పెట్టుబడులు కోరిన ఘనా దేశం

2 లో..

# జూబ్లీపోల్స్ ప్రచారం క్లైమాక్స్

- నేటితో ముగియనున్న ప్రచారం
- బీఆర్ఎస్‌దే గెలుపంటున్న సర్వేలు
- కాంగీనేతల్లో అసహనం పెరుగుతోందా
- కాంగ్రెస్ చేస్తున్న విమర్శలతో మేలా?కీడా?
- హీటెక్కిన ప్రచారంలో హాట్ హాట్ విమర్శలు
- మంత్రి పొన్నం వ్యాఖ్యలతో దుమారం
- తన వ్యక్తిత్వంపై జరుగుతున్న దాడి అన్న సునీత




**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని వస్తున్న సర్వేలు కాంగ్రెస్ నేతల్లో అసహనం పెంచుతున్నాయా? హద్దుమీరి ఆ పార్టీ నాయకులు చేస్తున్న తీవ్ర ఆరోపణలు, పరుష పదజాల విమర్శలు కాంగ్రెస్‌కు మేలు చేస్తాయా? చేటుతెస్తాయా? జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ముగింపు దశకు వచ్చింది. నాలుగైదు రోజులుగా సర్వేలు అన్నీ బీఆర్ఎస్ గెలుస్తాయంటూ చెబుతున్నాయి. సర్వే సంస్థలపై ఆగ్రహమో? సర్వేసంస్థల ఫలితాలపై ఆగ్రహమో గానీ? కాంగ్రెస్ పార్టీ నాయకులు సహనం కోల్పోయి విమర్శలు గుప్పిస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి ఒకటి రెండు సంస్థలు మినహా పలు సర్వే సంస్థలు బీఆర్ఎస్ అభ్యర్థికే మొగ్గు చూపుతున్నాయి. ఆమె విజయం ఖాయమనే విధంగా లెక్కలతో సహా వివరిస్తున్నాయి. సర్వేలన్నీ నిజం అవుతాయా అంటే అవునని చెప్పలేము.

గతంలో కూడా సర్వేలు బొక్క బోర్లా పడ్డాయి. మరోవైపు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ చేస్తున్న సర్వేలన్నీ డబ్బుపెట్టి చేయించుకున్నవేనని ఆరోపిస్తున్నారు. అదే సమయంలో తీవ్ర అసహనం ప్రదర్శిస్తున్నారు. కాంగ్రెస్ చేస్తున్న తీవ్రస్థాయి విమర్శలను ప్రజలు స్వీకరిస్తారా లేదా నిశబ్ధంగా తమ ఓటుతో తీర్పునిస్తారా? అనేది ఫలితాల నాడే తేలనున్నది.

**హీటెక్కిన ప్రచారంలో హాట్‌హాట్ విమర్శలు**

విజయబావుటా ఎగుర వేసేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ వారం రోజుల నుంచి ప్రచారాన్ని హీటెక్కించాయి. కాంగ్రెస్ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, ముఖ్య నాయకులు ప్రజల ముందుకు వస్తున్నారు. కార్నర్ మీటింగ్స్, రోడ్డు షో ల ద్వారా రేవంత్ రెడ్డి తన ప్రచారాన్ని కొనసాగిస్తుండగా, మంత్రులు, ఎమ్మెల్యేలు గల్లీ గల్లీ తిరుగుతున్నారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి మద్ధతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉంది కాని హద్దులు దాటి చేస్తున్న విమర్శలు కాంగ్రెస్ అభ్యర్థికి మేలు చేస్తాయా, కీడు చేస్తాయా? అనే సందేహాలను విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక విష పురుగు అని, తెలంగాణకు డ్రగ్స్, గంజాయి తీసుకువచ్చారని రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. నగరంలో జరిగే హత్యాచారాలకు అవే కారణమని, అందుకే ఈగిల్ వ్యవస్థను తీసుకువచ్చి దాడులు నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీ నవీన్ యాదవ్ ను పదే పదే రౌడీ అని ప్రచారం చేస్తున్న కేటీఆర్, దీపావళి పండుగ రోజు డ్రగ్స్ వాడిన వాళ్లే రౌడీలు అవుతారని రేవంత్ అన్నారు.



## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సెషన్స్

- శీతాకాల సమావేశాలకు షెడ్యూల్ ఖరారు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**



పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు కేంద్రం సిద్ధమైంది. డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19 వరకూ ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. పార్లమెంటు శీతాకాల సమావేశాలను నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

2 లో..



## సమస్య పేకప్

- ముగిసిపోనున్న ఆసియా కప్ వివాదం
- రంగంలోకి దిగిన ఐసీసీ
- పరిష్కారానికి ప్రత్యేక కమిటీ

**నీలగిరివార్త, స్పోర్ట్స్ డెస్క్ :**



భారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఆసియా కప్ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసీసీ ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఒమన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ పంకజ్ ఖిమ్జీ

మిగతా 2వ పేజీలో..

## ఈసీ రాజకీయ వివక్ష

- బీజేపీ కుట్రలు మేం బయటపెట్టాం
- అయినా చర్యలు ఈసీ తీసుకోవట్లేదు
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది



- ఓట్ చోరీపై రాహుల్ ఎనలేని పోరాటం
- 5 కోట్ల మందికిపైగా మద్ధతు ఇచ్చారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్- నీలగిరివార్త :**

దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్‌గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని

మిగతా 2వ పేజీలో..

## హైడ్రా రక్కసిని తరిమేద్దాం!

- జూబ్లిహిల్స్ ఓటర్లకు కేటీఆర్ పిలుపు
- పేదలపైనే కాంగ్రెస్ ప్రభుత్వం గురి
- వేలమంది ఇళ్లు నేలమట్టం చేసిన రేవంత్‌రెడ్డి సర్కార్
- కారుకు, బుల్డోజర్ మధ్యే ఈ ఎన్నికలు
- సునీతను గెలిపించి, కాంగ్రెస్ కళ్లు తెరిపిద్దాం
- ఎర్రగడ్డ రోడ్‌షోలో కేటీఆర్ ప్రసంగం



**హైదరాబాద్ - నీలగిరివార్త :**

ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో హైడ్రా రాక్షసిని తరిమికొట్టాలని ఈ నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం.. వేల మంది ఇండ్లను కూలగొట్టి.. గూడు లేకుండా చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా మన నేతల మీద కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇండ్లను కూలగొడుతున్నారు. ఏదో సాధించామని సంకలు గుద్దుకుంటున్నారు కాంగ్రెస్ నేతలు. దిమ్మతిరిగే తీర్పు మీరు ఇవ్వాలి. ఒక్కసారి ఆలోచించండి.. పదేండ్ల పాటు సంతోషంగా బతికాం. గరీబోళ్లను బ్రహ్మాండంగా చూసుకున్నారు కేసీఆర్. ఆసరా పెన్షన్లు ఇచ్చారు. కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద లక్షా నూట పదహారు రూపాయాల చొప్పున 15 లక్షల మంది ఆడబిడ్డలకు ఇచ్చి వారి పెళ్లిళ్లు చేశారు. కేసీఆర్ కిట్ ఇచ్చాం. వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళకు రూ. 2 వేలు, వికలాంగులకు రూ. 4 వేల పెన్షన్ ఇచ్చారు కేసీఆర్. హైదరాబాద్‌లోని పేదలకు 58, 59 జీవో కింద లక్షా 50 వేల పట్టాలు ఇచ్చారు. లక్ష డబుల్ బెడ్రూంలు కట్టించి ఇచ్చారు. 20 వేల లీటర్ల వరకు ఉచిత నీరు అందించారు. పుట్టిన పిల్లాడి నుంచి వృద్ధుల వరకు అందర్నీ ఆదుకున్నారు కేసీఆర్ అని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు పెరిగాయి. లక్షల ఉద్యోగాలు వచ్చాయి. పదేండ్లు రియల్ ఎస్టేట్ బాగుండే. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండేండ్లలో సర్వం నాశనమైంది. 4 వేల పెన్షన్ వచ్చిందా..? రెండున్నర

మిగతా 2వ పేజీలో..



## ఎన్టీపీసీ బూడిద చెరువు టెండర్‌పై వివాదం

- కుందనపల్లి గ్రామస్థుల ఆగ్రహం..
- న్యాయం చేయాలని డిమాండ్

2 లో..

## ఆట మొదలు పెడతా..తడాఖా చూపిస్తా

- కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆగం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :**

కాంగ్రెస్ పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రానున్న రోజుల్లో ఆట మొదలు పెట్టినప్పుడు తానేంటో చూపిస్తానని బీఆర్ఎస్, కాంగ్రెస్ కాళ్ల కింద భూమి కదలాలన్నారు.శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ బిడ్డలు బలిదానం చేసింది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాదా అని ప్రశ్నించారు. బలిదానం చేసుకున్నది కేసీఆర్ కుటుంబానికి బానిసలుగా ఉండడం కోసం కాదని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అధికారం ఉన్నప్పుడు మజ్లిస్ పెత్తనం చేస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. తెలంగాణ ప్రజలు అసలైన మార్పు కోరుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని

మిగతా 2వ పేజీలో..

## వేడెక్కుతున్న బీహార్ ఎన్నికల ప్రచారం

- బీహార్ చేపల కోసం పెద్దపెద్ద వాళ్లు వస్తున్నారు
- రాహుల్ చేపల వేటపై మోడీ వ్యంగ్యాస్త్రాలు

**పాట్నా :**



బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార, విపక్ష పార్టీలు పదునైన వ్యాఖ్యలతో విమర్శలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగారు. దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. బిహార్‌లో చేపలు పట్టడానికి ఇప్పుడు పెద్దపెద్ద వాళ్లు వస్తున్నారని, కొందరు ఎన్నికల్లో మునిగిపోయేందుకు ప్రాక్టీస్ చేస్తున్నారని ప్రధాని మోడీ ఛలోక్తులు విసిరారు.కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఇటీవల బిహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు బెగుసరాయి జిల్లాలో మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగడం, చేపలు పట్టడంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లోని సీతామర్హిలో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, ఒకానొక సమయంలో బిహార్ ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి చేపలను సేకరించేదని, కానీ మత్స్యశాఖకు సంబంధించి తాము తీసుకున్న చర్యల కారణంగా బిహార్ ఇప్పుడు చేపల పెంపకంలో స్వయం సమృద్ధిని సాధించిందని చెప్పారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలకూ ఎగుమతి చేస్తోందని అన్నారు. ఇక్కడి చేపలను చూసేందుకు పెద్దపెద్ద వాళ్లు కూడా వస్తున్నారని, కొందరు

మిగతా 2వ పేజీలో..

## మైసమ్మ ఆలయాలను కూల్చివేస్తారా?

- రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను ఎందుకు వదిలేశారు?
- హిందూ ఆలయాలంటే అంత చులకనా? ఎంత ధైర్యం?
- 48 గంటల్లో కూల్చివేసిన మైసమ్మ ఆలయాలను కట్టించాలి
- పెద్దపల్లి అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక

**కరీంనగర్ ప్రతినిధి - నీలగిరివార్త :**



గోదావరిఖనిలో 46 దారి మైసమ్మ ఆలయాలను అధికారులు కూల్చివేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో ఆలయాలను కూల్చివేసిన అధికారులు మసీదులను ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. కొద్దిసేపటి క్రితం హైదరాబాద్ నుండి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్

మిగతా 2వ పేజీలో..

## ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం

- బీహార్ ప్రచారంలో ప్రియాంక



**పాట్నా :** రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టొచ్చని భాజపా భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ విమర్శించారు. కతిహార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ

మిగతా 2వ పేజీలో..



# డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సెషన్స్

- శీతాకాల సమావేశాలకు షెడ్యూల్ ఖరారు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** పార్లమెంట్ శీతాకాల సమావే శాలకు కేంద్రం సిద్ధమైంది. డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19 వరకూ ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. పార్లమెం టు శీతాకాల సమావేశాలను నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు శనివారం ప్రకటించారు. 'పార్లమెంటరీ వ్యవహారాల అత్యవసర పరిస్థితులకు లోబడి డిసెంబర్ 1 నుంచి 19 వరకూ పార్లమెంటు శీతాకాల సమావేశాలను నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు' అని ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు.

# భరోసా భద్రతలో బలరాముడు నెంబర్ వన్

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :** సింగరేణి సంస్థలో ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో దేశంలోనే తొలిసారిగా ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి భవన్ కేంద్రంగా శనివారం సుమారు ఏడు బ్యాంకుల అధికారులతో సి అండ్ ఎండీ బలరామ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ బలరామ్ మాట్లాడుతు ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా సింగరేణి ఉద్యోగులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు, పొరుగు సేవల సిబ్బందికి రూ.40 లక్షల వరకు బీమా అందించడం జరుగుతుందని అన్నారు. వివిధ ప్రమాదాల్లో మరణించిన 34 మందికి దాదాపు రూ.30 కోట్ల బీమా సొమ్మును బ్యాంకుల ద్వారా అందించడం జరుగుతుందని బాధిత కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించిందని అన్నారు. అయితే ఒప్పంద కార్మికులకు కనీసం రూ.50 లక్షల ప్రమాద బీమా అందించాల్సిందిగా బ్యాంక్



అధికారులను విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఉద్యోగులు ఒక వేళ సహజ మరణంతో చనిపోతే కనీసం 20 లక్షల టర్మ్ బీమా ఇచ్చే విషయంలోనూ సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. సింగరేణిలో అమలు చేస్తున్న ఈ బీమా పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి అని ఇప్పటికే కోల్ ఇండియాలో సైతం అమలైందని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న ప్రాధాన్యతతో సింగరేణి సంస్థ ముందుకు వెళ్ళడం జరుగుతుందని ప్రభుత్వాలు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సంస్థ ఒక మంచి సంక్షేమ కార్యక్రమాన్ని అమలు జరపటంలో సహకారం అందిస్తున్న బ్యాంకర్లకు తన ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్ పవర్ ప్లాంట్లను, సోలార్ ప్లాంట్లను, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ తదితర ప్రాజెక్టులను చేపడుతున్న నేపథ్యంలో రుణ సదుపాయం కోరనున్నట్లు, దీనివల్ల ఇరు సంస్థలకు వాణిజ్యపరమైన లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఉద్యోగుల కోసం అందించిన ప్రమాద బీమా సదుపాయాన్ని మరింత పెంచే ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. దీనిపై బ్యాంకర్లు సానుకూలంగా స్పందించారు. సింగరేణితో దీర్ఘకాల వాణిజ్య బంధాన్ని కొనసాగించేందుకు మెరుగైన ప్యాకేజీని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, ఏజీఎం(ఫైనాన్స్) చక్రవర్తి, పీఎన్బీ, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్, హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు సురేశ్ కుమార్, సుమంత్ రెడ్డి, సుజీత్ ఝా, రేఖారావు, రమేశ్, విక్రమ్ సింగ్, రాజేశ్ సిన్హా, ఎడ్రిక్ అజయ్డిసౌజా, శ్రీ శంకర్ కుమార్, రాజీవ్ కుమార్, వాణి, మాధురి, సైదులు, మణికందన్, మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ పరిధిలో పోలీస్ ఆంక్షలు

## ప్రకటన జారీచేసిన కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్- నీలగిరివార్త :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ దృష్ట్యా ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఆదివారం సాయంత్రం నుంచి పోలింగ్ జరుగనున్న మంగళవారం సాయంత్రం వరకు అమల్లో ఉంటాయి. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం పరిధిలో 9వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ జరగనున్న 11వ తేదీ మంగళవాం సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లోకి వస్తాయి. అలాగే తిరిగి ఓట్ల లెక్కింపు జరిగే 14న ఉదయం 6 గంటల నుంచి 15 సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలన్నీ మూసి వేయాలని, హోటళ్లు, రెస్టారంట్‌లు, క్లబ్బులు మూసివేయాలని ఆదేశించారు. శాంతిభద్రతల నేపథ్యం లో నియోజకవర్గం వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధమన్నారు. ఓట్ల లెక్కింపు రోజున రహదారులు, జనావాసాల్లో టపాసులు పేల్చడం నిషేధమని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

# సింగరేణి సంస్థను పెట్టుబడులు కోరిన ఘనా దేశం

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :** తమ దేశంలో సింగరేణి సంస్థ పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం పలికింది రిపబ్లిక్ ఆఫ్ ఘనా దేశం. హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా శనివారం ఘనా దేశ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తో సమావేశమై పలు వ్యాపార అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా ఘనా దేశ ప్రతినిధి బృందం మాట్లాడుతు తమ దేశంలో ఖనిజ రంగంలో పెట్టుబడులకు అవకాశం ఉందని, ఈ విషయంలో అపార అనుభవం గల సింగరేణి సంస్థకు తాము స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. తమ దేశంలో ప్రధానంగా వజ్రాలు, బంగారం, బాక్సైట్, మాంగనీస్, లిథియం వంటి పలు ఖనిజాల తవ్వకం ఉత్పత్తులు పెద్ద ఎత్తున జరుగుతాయి అని ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తున్నాం అన్నారు. ఉత్పత్తి పెంచడానికి ఇందుకు అవసరమైన పెట్టుబడులను ఆహ్వానించడం కోసం వచ్చామని, మైనింగ్ ఎంతో అనుభవం ఉన్న సింగరేణి సంస్థ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. తమ దేశంలో బొగ్గు మైనింగ్ కూడా ఉందని, ఇందులోనూ సింగరేణి సహకారాన్ని



కోరుతున్నట్లు పేర్కొన్నారు. దీనిపై సిఎండి ఎన్.బలరామ్ స్పందిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా విదేశాల్లో ఇతర ఖనిజాలు, కీలక ఖనిజ రంగాల్లో కూడా ప్రవేశించాలని ఇప్పటికే నిర్ణయించి ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. ఘనా దేశంలో కూడా మైనింగ్ జరపటానికి గల అవకాశాలను త్వరలో పరిశీలిస్తామన్నారు. కీలక ఖనిజ తవ్వకాలకు అవకాశం ఉంటే అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో ఘనా దేశానికి చెందిన సాంకేతిక బృందం కేంద్ర ప్రభుత్వంతో సమావేశం కానుందని ఆ దేశ ప్రతినిధి బృందం పేర్కొంది. ఆ సమయంలో మరో దఫా సమావేశం కావాల్సిందిగా, అలాగే తమ దేశానికి సింగరేణి బృందాన్ని కూడా పంపించాల్సిందిగా సీఎండీని కోరారు. దీనిపై సీఎండీ ఎన్. బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ సింగరేణి అధికారుల బృందాన్ని పంపిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, ఘనా దేశ ప్రతినిధి బృందంలో బిజినెస్ కన్సల్టెంట్ అబ్దుల్ సలాం మోర్గాన్ అగ్బోటు, ఘనా దేశం తరఫున మాలి దేశ రాయబారి అహ్మద్ ఉమర్ సాండా, ఘనాదేశ అధ్యక్షులు జాన్ సోదరులు ప్రముఖ వ్యాపారవేత్త మైకేల్ మహామ, ఘనా దేశ స్టాండర్డ్స్ బోర్డ్ ఛైర్మన్ మొగ్తారి హుడు, ఘనా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్యాలయ సీనియర్ కరస్పాండెంట్ అగ్రే ఎలిషమా ఫ్రెడరిక్, నేషనల్ సెక్యూరిటీ విభాగం అధికారి అంగా మ్యైన్ సైతాసలిఫు, ప్రముఖ వ్యాపారవేత్త అగ్బెంకోర్ ఎడ్నా ఈడెం, ఘనా బిజినెస్ హెడ్ పరుల్ కక్కర్ పాల్గొన్నారు.

# ఈసీ రాజకీయ వివక్ష

మొదటిపేజీ తరువాయి..

ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజల పై ఉందన్నారు. నవీన్‌యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

# సమస్య పేకప్

మొదటిపేజీ తరువాయి..

నేతృత్వం వహించనున్నారు. గతంలో పలు వివా దాల సమయంలో ఆయన మధ్యవర్తి త్వం వహించారు. ఓ నివేదిక ప్రకా రం.. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీ సీఐ ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని లేవనెత్తింది. దాంతో ఐసీసీ ఈ వ్యవ హారంలో జోక్యం చేసుకొని కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఏడాది సెప్టెం బర్‌లో జరిగిన ఆసియా కప్‌లో పాక్‌పై భారత్ విజేతగా నిలిచింది. అయితే, పీసీబీ, ఏసీసీ ఛైర్మన్‌గా ఉన్న మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని ప్రదానం చేసేందుకు వేదికపైకి రాగా.. టీమిం డియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీ తీసుకునేందుకు నిరాకరిం చాడు. నఖ్వీ పాక్ హోం మంత్రిగా కొనసాగుతుండడంతో ట్రోఫీని అందు కునేది లేదని స్పష్టం చేశాడు. భార త్‌లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం లో ఆయన పాత్రపై అభ్యంతరాలు వ్యక్తం ట్రోఫీని అందుకునేందుకు సూర్య నిరాకరించినట్లు నివేదికలు తెలిపాయి. ఏసీసీ అధ్యక్షుడిగా ట్రోఫీని ప్రదానం చేసే అధికారం తనకు మాత్రమే ఉందని నఖ్వీ స్పందించగా.. ఆ తర్వాత ట్రోఫీ లేకుండానే టీమిండియా సంబురాలు చేసుకుంది. దాంతో నొచ్చుకున్న నఖ్వీ ఆసియా కప్, మెడల్స్‌ను తీసుకెళ్లిపోయారు. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఈ అంశాన్ని లేవనెత్తింది. సమావే శంలో వాతావరణం స్నేహపూర్వకంగా ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బోర్డులు రెండుదేశాలను శాంతింప చేసేందుకు ప్రయత్నించాయి. ట్రోఫీని వివాదాన్ని పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని వేసేందుకు అంగీకరించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి పీసీబీ ఛైర్మన్ నఖ్వీ సైతం హాజరయ్యారు. భారత్, పాక్ రెండు క్రికెట్ ప్రపంచంలో కీలకమైన సభ్యదేశాలని.. విభేదాలను పరిష్కరించేందుకు ఐసీసీ బోర్డు అంగీకరించదని మీడియా నివేదికలు తెలిపాయి. పాక్ సెనేట్ కీలక సమావేశం వాయిదా పడినందున.. నఖ్వీ చివరి నిమిషంలో దుబాయిలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ట్రోఫీ వివాదాన్ని పరిష్కార బాధ్యతలను ఒమన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ ఖిమ్జీపై ఉండగా.. రెండుదేశాల బోర్డులతో ఆయనకు సత్సంబంధాలున్నాయి. దాంతో వివాదం సమసిపోతుందని ఐసీసీ భావిస్తున్నది.

# హైడ్రా రక్కసిని తరిమేద్దాం!

మొదటిపేజీ తరువాయి..

వేలు వచ్చాయా? తులం బంగారం వచ్చిందా? కేసీఆర్ ముందే చెప్పిడు.. తులం బంగారం ఇచ్చేటోళ్లు కాదు మెడలో ఉన్న పుస్తెల తాడు గుంజుకుపోయేటోళ్లు. ఒక్క కొత్త ఇల్లు కట్టలేదు.. ఇటుక పెట్టలేదు.. కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే సర్వనాశనం అవుతది తెలంగాణ. రేవంత్ రెడ్డి పుట్టిన పిల్లాడి నుంచి చనిపోయే ముసలోడి దాకా అందర్నీ మోసం చేసిండు. 420 హామీలు ఇచ్చారు. డిక్లరేషన్లు పెట్టారు.. ఒక్కటి కూడా అమలు కాలేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నిక కారుకు, కాంగ్రెసోళ్ల బుల్డోజర్‌కు మధ్య. కారు గెలిస్తే బుల్డోజర్ రాదు.. కాంగ్రెస్ గెలిస్తే బుల్డోజర్ ఎప్పుడు వస్తదో తెలియదు. కత్తి కాంగ్రెసోడికి ఇచ్చి యుద్ధం చేయమంటే సాధ్యం కాదు. దయచేసి ఆలోచించండి.. ఈ ఎన్నిక ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టి పేద వారి గూడు కొలగొట్టిన కాంగ్రెస్ పార్టీకి, పేదవాడి కోసం గల్లాపట్టి కొట్లాడి నిలదీస్తున్న బీఆర్ఎస్ పార్టీ మధ్య జరుగుతుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఎన్టీపీసీ బూడిద చెరువు టెండర్‌పై వివాదం

## కుందనపల్లి గ్రామస్థుల ఆగ్రహం.. న్యాయం చేయాలని డిమాండ్

**నీలగిరివార్త- పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :** రామగుండం ఎన్టీపీసీ పరిధిలోని బూడిద చెరువు టెండర్ విషయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తమను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ కుందనపల్లి గ్రామస్థులు కొందరు శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు.ఆన్‌లైన్ టెండర్ తమకు దక్కినప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు తమ పనులను అడ్డుకుంటున్నారని, దీని వెనుక స్థానిక ఎమ్మెల్యే హస్తం ఉందని ఆరోపించారు. కుందనపల్లి గ్రామవాసి ఆల్లెటి గణేష్ మీడియాతో మాట్లాడుతూ తమకు చిలక ప్రసాద్, దువ్వాసి పరమేశ్‌తో కలిసి ఇండియా వైడ్‌గా వేసిన ఆన్‌లైన్ టెండర్ ద్వారా ఎన్టీపీసీ సంస్థ నుంచి అనుమతి లభించిందని తెలిపారు. తాము చట్టబద్ధంగా ఆన్‌లైన్ ద్వారా టెండర్‌ను దక్కించుకున్నామని, ఎంసి కన్స్ట్రక్షన్ ఇంజనీరింగ్ సంస్థ ద్వారా మిషన్ పర్మిషన్ కూడా తెచ్చుకున్నామని వివరించారు. అయితే,తాము మిషన్‌ను తీసుకెళ్లే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారని ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే వారు ఈ పనికి పాల్పడుతున్నారని స్పష్టం చేశారు. ఎలకాలపల్లి గోదావరినుంచి కాంగ్రెస్ కార్యకర్తలను పిలిపించి తమపై దాడికి ప్రయత్నించారని పేర్కొన్నారు. ఫలితంగా, తమ పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఈ గొడవపై పోలీసుల వద్దకు వెళ్లగా, మొదట ఎస్ఐ పిలిపించి సీఐ దగ్గరకు వెళ్లి మాట్లాడాలని,లేదంటే 'లా అండ్ ఆర్డర్ ఇష్యూ' అవుతుందని చెప్పినట్లు గణేష్ తెలిపారు. తాము సీఐ వద్దకు వెళ్లగా, వారు కూడా "ఏ గొడవలు లేకుండా ఎమ్మెల్యేతో మాట్లాడి, వారి మట ప్రకారం పనులు చేయాలి" అని, డైరెక్టుగా పనులు చేయడానికి వీల్లే



దని చెప్పినట్లుగా వారు తెలిపారు. తమది ఆన్‌లైన్ టెండర్ ఉన్నప్పటికీ తమను అడ్డుకోవడంపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఎమ్మెల్యేనా లేక అందరికీ ఎమ్మెల్యేనా అని ప్రశ్నించారు. తమ టెండర్ నడుస్తుంటే, ఎటువంటి టెండర్ లేని మరొక కాంగ్రెస్ కార్యకర్తలకు సంబంధించిన మిషన్ నడుస్తోందని, దాన్ని ఊరు టెండర్ అని చెబుతున్నారని ఆరోపించారు. నిజంగా అది ఊరి టెండరే అయితే, తమ టెండర్‌ను, వారి టెండర్‌ను రద్దు చేసి, గ్రామ పంచాయతీలో ఇద్దరి టెండర్లను కలిపి పెట్టి, గ్రామంలో ఇంటింటికి ఒక ఓటు తీసి, ఆ గ్రామస్థులతోనే ఎవరికి ఇవ్వాలో నిర్ణయించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, లేదంటే డీఎస్పీ కి కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కుందనపల్లి గ్రామస్థులు తమ సమస్యపై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనను కొనసాగించారు. ఈ ఆందోళనలో కుందనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆట మొదలు పెడతా..

మొదటిపేజీ తరువాయి..

పేదల ఇళ్ళు కూల్చుతామంటే ప్రాణాలు తెగించి బీజేపీ పోరాడుతోందన్నారు. మూసీ పేరుతో పేదలగూడు కూల్చితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సోషల్ మీడియా చూడాలని.. భాష, పద్ధతి మార్చుకోవాలని ఆ రెండు పార్టీల నేతలకు హితవుపలికారు. అలాగే కేటీఆర్, కిషన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ బ్యాడ్ బ్రదర్స్ అంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కూడా కేంద్రమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# మైసమ్మ ఆలయాలను కూల్చివేస్తారా?

మొదటిపేజీ తరువాయి..

కమిషనర్ అరుణశ్రీలకు ఫోన్ చేసిన బండి సంజయ్ ఆలయాలను కూల్చివేయడంపై మండిపడ్డారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని విస్తరణలో భాగంగా కూల్చివేశామంటూ అధికారులు చెప్పడంతో "రోడ్డుకు అడ్డంగా మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటిని ఎందుకు కూల్చివేయలేదు"అని ప్రశ్నించారు. దీనిపై అధికారులు నీళ్లు నమలడంతో "ఏం తమాషా చేస్తున్నారా?ఎవరి మెప్పు కోసం మూకుమ్మడిగా మైసమ్మ ఆలయాలను కూల్చివేశారు? ఆటోడ్రైవర్ల అడ్డాల దగ్గర ప్రతిరోజు మైసమ్మ ఆలయం వద్ద మొక్కుకుంటారు. భక్తులు నిత్యం దర్శించుకుంటారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో ఇష్టమొచ్చినట్లు కూల్చివేస్తారా? భక్తుల మనోభావాలు పట్టవా? పోనీ అదే రోడ్డుకు అడ్డంగా అక్కడ మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటినెందుకు కూల్చివేయలేదు? హిందువులంటే అంత చులకనా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 48 గంటలు టైమిస్తున్నా. కూల్చివేసిన దారి మైసమ్మ ఆలయాలన్నింటినీ ఆలోపు పునరుద్ధరించాలి. లేకపోతే దారికి అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయిస్తా అని సవాల్ విసిరారు.

# వేడెక్కుతున్న బీహార్ ఎన్నికల ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

చెరువుల్లో డైవింగ్ చేస్తుంటే, మరికొందరు బిహార్ ఎన్నికల్లో మునిగిపోయేందుకు ప్రాక్టీస్ చేస్తున్నారంటూ పరోక్షంగా రాహుల్‌పై సెటైర్ వేశారు. కొన్నిరోజుల క్రితం బెగు సరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. ఆయన వెంట మాజీ మంత్రి, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారని కాంగ్రెస్ వెల్లడించింది.

# ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం

మొదటిపేజీ తరువాయి..

సంస్థలు అన్నింటిని తన ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకే అప్పగిస్తున్నారు. ఆయన కట్టా వంటి పదాలను ఉపయోగించి, ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించే దిశగా రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

ఆదివారం

09.11.2025


# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

నవీన్ యాదవ్ గెలిస్తే అభివృద్ధి, గెలవకపోతే రాస్తారోకోలు మాత్రమే

జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్‌ను ఘన విజయంతో గెలిపించాలి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 8 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

రాబోయే మూడేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ బస్తీలో పుట్టి పెరిగిన నవీన్ యాదవ్ ప్రజల మనసులో స్థానం సంపాదించుకున్న నాయకుడు. ఆయన గెలిస్తే అభివృద్ధి, గెలవకపోతే రాస్తారోకోలు మాత్రమే మిగులుతాయి. నవీన్ యాదవ్ గెలిస్తే సీఎం రేవంత్ రెడ్డి దాకా ప్రజల పనులు సులభంగా జరిగే అవకాశం ఉంది అని జగ్గారెడ్డి అన్నారు. కేటీఆర్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేటీఆర్ ఈ ఉపఎన్నికను తన రాజకీయ భవిష్యత్తు కోసం వాడుకుంటున్నాడు. కేసీఆర్ వారసత్వాన్ని దక్కించుకోవడానికి కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాడు. జూబ్లీహిల్స్ ప్రజలు కేటీఆర్ మాటలను, సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను నమ్మకండి అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల సమస్యలను పరిష్కరించగలదని, జూబ్లీహిల్స్ ఓటర్లు ఆలోచించి నవీన్ యాదవ్‌ను ఘన విజయంతో గెలిపించాలని పిలుపునిచ్చారు



# సెయింట్ ఆంథోనీస్ అధినేత సాలోమన్ రెడ్డికి గౌరవ డాక్టరేట్

విద్యా సేవల పట్ల మలేషియా మాస్ట్రో యూనివర్సిటీ

గౌరవం పాఠశాల తరపున ఘన సన్మానం

**సంగారెడ్డి, నవంబర్ 8 (నీలగిరి వార్త ప్రతినిధి):**

సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థలో శనివారం సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఈ. సాలోమన్ రెడ్డి గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సాలోమన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ. అరుణ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ. జయబాల రెడ్డి, డైరెక్టర్ ఈ. విజయ కుమార్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఈ. జ్యోతి రెడ్డి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జోహార్, వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్ లక్కిశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు స్వాగత నృత్యం, సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమాన్ని అలరించారు. 26 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించినందుకు గాను మలేషియా మాస్ట్రో యూనివర్సిటీ డాక్టర్. ఈ. సాలోమన్ రెడ్డికి గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, సేవాభావం గల సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని డా. సాలోమన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. పాఠశాల తరపున ఆయనకు శాలువా, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.



# డబ్బాలో పాన్ కాదూ మద్యం సువాసన! కౌలం పేట పాన్ షాపుపై విమర్శలు

మద్యం తాగుడు కేంద్రంగా మారిన పాన్ డబ్బా... ఎక్సైజ్ శాఖ ఎక్కడ?

**సంగారెడ్డి, నవంబర్ 8 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా, కంది మండల కేంద్రంలోని కౌలంపేట గ్రామం నేషనల్ హైవే పక్కనే గల పాన్ డబ్బా వద్ద రాత్రివేళలలో మద్యం విందులు జోరుగా సాగుతున్నాయి. ప్రజలకు విశ్రాంతి ఇవ్వాల్సిన ప్రదేశం ఇప్పుడు మందుబాబులకు అడ్డాగా మారింది. పాన్ డబ్బా పక్కనే ప్రభుత్వ పాఠశాల ఉండటం గమనార్హం. విద్యార్థులు, మహిళలు, గ్రామస్థులు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్తూ వస్తూ అసహజ దృశ్యాలు చూడాల్సి రావడం తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. స్థానికులు చెబుతున్న ప్రకారం, పాన్ డబ్బా వద్ద మద్యం తాగి రచ్చ చేసే ఘటనలు తరచూ జరుగుతున్నాయి. కొందరు అక్కడే మద్యం సీసాలు విసరడం వలన పరిసరాలు చెత్తతో నిండిపోతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలను కట్టడి చేయాలి అని కోరుతున్నారు. అధికారులు కఠినంగా వ్యవహరించకపోతే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



## సీఎంరాకకై ఎదురుచూస్తున్న300 కోట్ల

# సీఎస్ఆర్ నిధుల దవాఖాన

**డాక్టర్ కిషన్ రావుపేరు పెట్టాల్సిందే!**

**మేధావులఫోరంకన్వీనర్ కస్బా శంకరరావు మేధాపాట్కర్ పురుషోత్తంరెడ్డిలతో కల్సిపోరుసల్పిన డాక్టర్ కిషన్ రావు సీఎస్ ఆర్ ఫండ్స్ సాధించిన ఘనత దివంగత డాక్టర్ కిషన్ రావుదే!**

**పెద్ద దవఖానాకు పెద్దాయన పేరు పెట్టాలని పారిశ్రామిక వాసుల మనవి**

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**








సుప్రీం కోర్టులో కేసు వేసి 567 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు నిధులను రాబట్టిన డాక్టర్ కిషన్ రావు కాలుష్యానికి వ్యతిరేకం గా అలుపెరుగని పోరాటం చేసిన ఘనుడు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇప్పటికీ పారిశ్రామిక ప్రాంతాల ప్రజలు ఉచిత మంచినీరు త్రాగుతున్నారని మేధావుల ఫోరం కన్వీనర్ కస్బాశంకర్ రావు తెలిపారు కాలుష్యం బారిన పడిన, పంట పొలాల రైతులకు చెక్కులు ఇప్పించిన ఘనత డాక్టర్ కిషన్ రావుదేనని కాలుష్యానికి వ్యతిరేకం గా అలుపెరుగని పోరాటం చేసి, ప్రమాదకర రసాయన పరిశ్రమల యజమానులకు సుప్రీం కోర్టు తో మొట్టికాయలు వేయించిన కాలుష్య వ్యతిరేక పోరాటయోధుడు గా 567 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత సీఎస్ఆర్ నిధులుమద్రాసు గ్రీన్ ట్రిబ్యునల్ లో డిపాజిట్ చేయించిన పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ కిషన్ రావు అని కస్బా శంకరరావు తెలియజేశారు. పారిశ్రామికీకరణ పేరుతో ఆసియా ఖండంలోనే పెద్ద పారిశ్రామిక ప్రాంతం గా పేరు పొందిన పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతం, ప్రపంచ దేశాలను ఆకర్షించి, ఉద్యోగ ఉపాధి కి ఆలవాలంగా నిలిచిందని కస్బా అన్నారు. పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు కావడంతో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఉపాధి, ఉద్యోగ రీత్యా పటాన్ చెరువు ప్రాంతానికి వలస వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో పటాన్ చెరువు వివిధభాషలు, వివిధ సంస్కృతులు, వివిధ మత విశ్వాసాలు, వివిధ వస్త్రధారణలతో భిన్నత్వంలో ఏకత్వంగా పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతాన్ని ఆదర్శంగా తీసుకోవచ్చని శంకరరావు అన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి హాని లేకుండా ఆదర్శంగా నిలిచిన ప్రాంతంగా పటాన్ చెరువు విరాజిల్లుతున్న రోజులలో ఇక్కడే అసలు సమస్య మొదలయిందని శంకర్ రావు తెలిపారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికీకరణ పేరుతో నూతన పరిశ్రమల ఏర్పాటుకై, పారిశ్రామిక యజమానులకు ఆహ్వానాలు పలికి, పరిశ్రమలను స్థాపించడానికి కావలసిన రాయితీలు కల్పించింది. పరిశ్రమల ఏర్పాటు పేరుతో ఇతర దేశాల ప్రజలు తిరస్కరించిన భయంకర కాలుష్య కారక పరిశ్రమలను పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పడం తో ప్రాంతమంతా కాలుష్యంతో నిండిపోయి, రసాయన పరిశ్రమలు వదిలే వ్యర్థ రసాయనాలతో, విషవాయువులతో పటాన్ చెరువు ప్రాంతంలోని చెరువులు, కుంటలు కాలుష్య జలాలతో నిండిపోయి, పరిశుభ్రమైన నీటితో ఉన్న చెరువులు, కుంటలు కాలుష్యకారక వ్యర్థ జలాలతో స్వచ్ఛమైన నీటితో ఉన్నచెరువులు రంగునీటితో మారి, ప్రమాదకర జలాలతో కాలుష్యంగా మారిపోయాయని శంకర్ రావు తెలిపారు. పెద్ద దవాఖానాకు పెద్దాయన దివంగత డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలని స్థానికులు అభ్యర్థిస్తున్నారు చెరువులలో ఉన్న చేపలు, దాహార్తి తీర్చుకోవడానికి వెళ్లిన పశువులు అట్టి నీరును త్రాగి వేల కొద్ది చేపలు చనిపోవడం, వ్యవసాయ ఆధార సంపద అయిన పశువులు మరణించడం, పటాన్ చెరువు ప్రాంతాలలోని ప్రజలకు వైద్య శాస్త్రానికే అంతు చిక్కని భయంకరమైన చర్మవ్యాధులు ఏర్పడి గర్భిణీ స్త్రీలు గర్భాలను కోల్పోయి, భయంకరమైన, దుర్భరమైన ఆరోగ్య సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నారని ఆ రోజుల్లో వృత్తి రీత్యా డాక్టర్ అయిన డాక్టర్ కిషన్ రావు పటాన్ చెరువు పట్టణంలో చిన్న వైద్యశాలను ఏర్పాటు చేసుకుని, ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న సందర్భంగా కాలుష్య బారిన పడి వస్తున్న రోగుల దీన పరిస్థితులను చూసి చలించి, పారిశ్రామిక ప్రాంతాల ప్రజలను భయంకరమైన రోగాల నుండి రక్షించాలి అంటే ఒకే ఒక్క మార్గం కాలుష్యం వెదజల్లే రసాయన పరిశ్రమలను మూసివేయడమే ఒక్కటే పరిష్కార మార్గమని భావించి, పర్యావరణ ప్రేమికులు,మేధావు లతో కలిసి, స్థానికంగా ఉన్న బాధితుల గ్రామాల రైతులతో, యువకులతో, స్థానికులతో చర్చించి కాలుష్య వ్యతిరేక పోరాట సమితిని ఏర్పాటు చేసి, కాలుష్యం వెదజల్లే రసాయన పరిశ్రమలను మూసివేయాలని డాక్టర్ కిషన్ రావు ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ప్రాంత ప్రజలందరికీ తెలిసిన విషయమే అని శంకరరావు అన్నారు ఉత్తర భారతంలో పర్యావరణ ప్రేమికురాలుగా పేరు ఉన్న మేధాపాట్కర్ తో, పర్యావరణ ప్రేమికుడు ప్రొఫెసర్ కే.పురుషోత్తం రెడ్డితో కలిసి స్థానికంగా ఉన్న రైతులతో, యువకులతో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి అరెస్టులై, జైలు జీవితాన్ని గడిపిన డాక్టర్ కిషన్ రావు. కాలుష్యం వెదజల్లే రసాయన పరిశ్రమల యాజమాన్యాలు దిగి రాకపోవడంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నో విజ్ఞాపన విన్నపాలను ఇచ్చినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుస్పందించక పోడం తో డాక్టర్ కిషన్ రావు సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని ఆశ్రయించడం జరిగింది. సుప్రీంకోర్టు ధర్మాసనం మద్రాస్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టుకు వెళ్లాలని సూచించడంతో మద్రాస్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో కాలుష్యం వెదజల్లే రసాయన పరిశ్రమల యాజమాన్యాలపై కేసు వేయడం జరిగింది. మద్రాస్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్ట్ సుప్రీంకోర్టు సలహాతో అనుభవం ఉన్న న్యాయవాదులతో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. న్యాయవాదుల నిజనిర్ధారణ కమిటీ పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతాలలో పర్యటించి, నిజా,నిజాలను సుప్రీంకోర్టు ధర్మాసనానికి తెలియపరచాలని తెలపడంతో సుప్రీంకోర్టు న్యాయవాదుల బృందం పారిశ్రామిక ప్రాంతాలలోని అన్ని చెరువులను, కుంటలను పరిశీలించడమే కాకుండా, రాత్రి వేళలో బస చేసి, పరిశ్రమలు వదిలే విషవాయువుల్ని నుపీల్చుకొని ప్రమాదకర విష వాయువులు అని నిర్ధారించుకుని, బాధిత ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి చర్మవ్యాధులను చూసి, చెరువులను కుంటలను క్షుణ్ణంగా పరిశీలించి, నీటి శాంపిల్స్ ను, వ్యర్థ కాలుష్య జలాల నీరును త్రాగి చనిపోయిన పశువుల,చేపల శాంపిల్స్ తో సుప్రీంకోర్టు ధర్మాసనానికి రాతపూర్వకంగా రిపోర్టు ఇవ్వడం జరిగిందని న్యాయవాదుల బృందం పరిస్థితి తీవ్రతను వ్రాత పూర్వకంగా తెలియజేయడంతో సుప్రీంకోర్టు ధర్మాసనం వెంటనే స్పందించి, డాక్టర్ కిషన్ రావు ను ఢిల్లీ సుప్రీంకోర్టుకు పిలిపించి, డాక్టర్ కిషన్ రావు స్టేట్మెంటును రికార్డ్ చేయడం జరిగింది. సుప్రీంకోర్టు ధర్మాసనం కాలుష్య కారక పారిశ్రామిక యజమానులకు మొట్టికాయలు వేస్తూ వెంటనే నష్టపరిహారంగా, బాధితులను ఆదుకునే విధంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు( సి ఎస్ ఆర్ ఫండ్స్ ) 567 కోట్ల సీఎస్ఆర్ నిధులను డిపాజిట్ చేయాలని కాలుష్యం వెదజల్లే రసాయన పరిశ్రమల యజమానులను ఆదేశించడంతో 567 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు (సీఎస్ఆర్) మద్రాస్ ట్రిపుల్ కోర్టులో డిపాజిట్ చేయించడంలో దివంగత డాక్టర్ కిషన్ రావు పాత్ర కీలకం. అంతేకాకుండా సుప్రీంకోర్టు ధర్మాసనం ఇంకొక అడుగు ముందుకు వేసి, పారిశ్రామిక ప్రాంతాల మంచినీరు కాలుష్యం కావడంతో స్వచ్ఛమైన మంచి నీటిని కంపెనీ యాజమాన్యాలు ఉచితంగా అట్టి ప్రాంతాల ప్రజలకు అందివ్వాలని ఆదేశించడంతో ఇప్పటికీ పారిశ్రామిక ప్రాంతాలలోని దాదాపు 100 గ్రామాల ప్రజలు ఉచిత మంజీరా మంచినీరు త్రాగుతున్నారని దానికి ప్రధాన కారణం దివంగత డాక్టర్ కిషన్ రావు అని శంకరరావు తెలిపారు పెద్ద దవాఖానాకు పెద్దాయన దివంగత డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలనిపటాన్ చెరువు పట్టణంలో 300 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో (సీఎస్ఆర్ ఫండ్స్) తో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించబడి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు మేధావులఫోరంకన్వీనర్ శంకర రావు తెలిపారు. నూతన సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ ను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి, సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు అట్టి పెద్ద దవాఖానాకు పెద్దాయన దివంగత డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలని పారిశ్రామిక ప్రాంతాలలోని మేధావి వర్గం, కాలుష్య బారిన పడి నష్టపరిహారం పొందిన గ్రామాల ప్రజలు పెద్ద దవాఖానాకు పెద్దాయన దివంగత డాక్టర్ కిషన్ రావు పేరు పెట్టాలని మేధావులు పారిశ్రామిక ప్రాంతాల ప్రజలు ముక్తకంఠంతో అభ్యర్థిస్తున్నారు.

# ఎల్కతుర్తి లో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి దిశగా దూసుకుపోతుంది

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 08:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు వేడుకలను జోష్‌గా జరిపి కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రంలో విద్య వైద్యం సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి ఆరు గ్యారంటీలు సమర్థంగా అమలవడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో హనుమకొండ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొర్రె మహేందర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పెండ్యాల తిరుపతి మాజీ వార్డు సభ్యులు అంబాల స్వామి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శనగరపు సాహూ మాజీ జిల్లా జనరల్ సెక్రటరీ మంద సుమన్ గౌడ్ సోషల్ మీడియా మండల కన్వీనర్ అంబాల జగన్ కాంగ్రెస్ నాయకులు పెద్ద గొల్ల రాజు యాదవ్ అంబాల రమేష్ బొంకూరి రమేష్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు



# సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పటాన్‌చెరులో అన్నదాన కార్యక్రమం

డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**సంగారెడ్డి, నవంబర్ 8 (నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గంలో పేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి, నావరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, 112వ డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేష్ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు గాండ్ల శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, మతిన్, అతిక్, విక్రమ్ గౌడ్, మహేందర్ రెడ్డి, ముత్తంగి అశోక్, శ్రీను, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రేవంత్ రెడ్డి పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.



# ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి లయంలో ఘనంగా సంకస్ట చతుర్థి వేడుకలు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం స్థానిక నర్సంపేట అయ్యప్ప స్వామి ఆలయంలో రాత్రి 7 గంటలకు సంకస్టహర చతుర్థి పూజాధికాలు ఆర్చక స్వాములు దేవేష్ మిశ్ర భక్తుల మధ్య ఘనంగా చేశారు, వేదంపండితులు తోలుత ఘణపతి పూజ పుణ్యహవాచనం, తదనంతరం భక్తులందరి గోత్రణామాలు అర్చన, సంకష్ట హర విగ్నేశ్వరుడికి ప్రదోషకాల ములో పంచామృత అభిషేకం పాలాభషేకం మహిళలు భక్తులు చేశారు ఆనంతరం అలంకరణ చేశారు, ఇట్టి కార్తీక మాస ఆధ్యాత్మిక కార్యక్రమం లో మాధారపు.రాజ్యలక్ష్మి చంద్ర శేఖర్ దంపతులు సుమారు 45000/- రూపాయల పంచలోహ సంకష్ట విజయ గణపతి విగ్రహాన్ని ఆలయానికి అంది ంచ డం జరిగింది, అన్న ప్రసాద ధాత పబ్బ. సృజన శ్రీనివాస్ దంపతులు అభిశేఖ అన్నప్రాసద వితరణ చేశారు, నర్సంపేట పట్టణ ప్రజలు భక్తులు దంపతులు దాతలు పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు, మహిళలు పంచముఖ లింగేశ్వర స్వామి ఆలయం ముందు అలంకరణ ఓమ్ ఆకారము, లింగాకారము, స్వస్తిక్ అకార ముతో కార్తీక దీపాలు వెలిగించారు, చివ రగా భక్తులు చంద్ర దర్శనముతో కనులవి ందు చేశారు నిర్వాహకులు పబ్బ. శ్రీని వాస్ మల్యాల రాజు, శ్రీ ధర్మ శాస్త చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి మాసం ఇదే ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు జరుగుతాయని అత్యంత ముఖ్యమైన పనులు విజయవంతమవుతాయని సంకట హర అంటనే ఆటంకాలు తొలగి శుభం కార్యసాధన జరుగుతుందని తెలిపారు, ఇట్టి వేడుకల్లో పెద్దలు శ్రీమతి శ్రీ సింగి రికొండ మాధవశంకర్ చైర్మన్, అధ్యక్షులు ఎస్. సురేష్, కార్యదర్శి చింతల. కమ లాకర్, కోశాధికారి. దొడ్డ.రవీందర్, దాతలు నందయ్య స్వామి, బండారుపల్లి. చెంచరావు, పాలకుర్తి. శ్రీనివాస్, రాజు, వజీనపెల్లి లక్ష్మయ్య, దొడ్డ. వేణు, బాధం. అనిల్ ఇంకా పెద్దలు, మహిళలు పాల్గొ న్నారు, అనంతరం తీర్ధము అన్న ప్రసాద వితరనతో కార్యక్రమం సుసంపన్నం ముగిసింది.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం

## తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం. వెంకటేశం గౌడ్ నియమాకం



**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 8):**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం వెంకటేశం గౌడ్ నీ నియామకం చేశారు. మల్లం వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ మేమెంతో మాకంత బీసీ లా జనాభా దామాష ప్రకారం విద్యా, ఉద్యోగాలలో 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేర్చి విద్య ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు అత్యధిక శాతంలో గెలుపొందడం కోసం ప్రతి బీసీ బిడ్డ ఒక యజ్ఞం లాగా పనిచేసి బీసీల సత్తా చాటుతూ రాబోయే 2028 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో 60 మంది బీసీ బిడ్డలను ఎమ్మెల్యేలు గా గెలుపుంచుకొని బీసీ ముఖ్యమంత్రి నీ పీఠం పై కూర్చోబెట్టడమే తమ ముందు ఉన్న ప్రథమ కర్తవ్యం అని ఆ దిశగా పనిచేయడానికి జాతీయ వ్యవస్థపాక అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నతో నేను ముందు ఉంటానని నా నియమాకం కీ సహకరించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపీనాథన్ గౌడ్ కట్టేకోల రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు నియోజకవర్గంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్లో తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి డైనమిక్ లీడర్ ద యంగ్ ఐకాన్ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కొండ మురళీధర్ రావు ఎక్స్ ఎమ్మెల్సీ కొండా సురేఖ మేడం అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ సూచనలతో శనివారం 28 డివిజన్లో వరంగల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహింపబడి కేక్ కటింగ్ ప్రోగ్రాం మరియు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం అంతేకాకుండా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్మికులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ 28వ డివిజన్ అధ్యక్షుడు కురిమిళ్ళసంపత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి మల్ల రమేష్ ఐలోని వెంకన్న మాటేటి నవీన్ కుమార్ బట్టు కృష్ణంరాజు కన్నోజు జలంధర్ బి శ్రీకాంత్ దుర్గేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జల శ్రవణ్ కుమార్ రానా సింగ్ వరంగల్ నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న డివిజన్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ ప్రవళిక ,భారత మమత ,గట్టు రేఖ ,స్వప్న, శారద ,మౌనిక, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ధనలక్ష్మి , డివిజన్ అధ్యక్షులు సకిలాల రజనీకాంత్ జన్ను వివేక్ కుసుమ సతీష్ బోట్ల, ప్రసాద్ , మహిళా అధ్యక్షురాలు కార్పొరేటర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండా అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.




# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి శ్రీ లంకెలా - దీపక్ రెడ్డి తో పాటు

## ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం ఎర్రగడ్డ ప్రాంతంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ , వరంగల్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ – రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు , బీజేపీ పార్టీ అభ్యర్థి లంకెల దీపక్ రెడ్డి తో ఇంటింటి ప్రచారంలో పాల్గొని దీపక్ రెడ్డి ని భారీ మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణఇంటింటి ప్రచారంలో భాగంగా వరంగల్ నుండి విచ్చేసిన కాశీబుగ్గ మండల అధ్యక్షులు శ్రీ అపురూప రాజనిష్ నేత , బీజేవైఎం కార్యదర్శి రాజేష్ , మాజీ 21 వ డివిజన్ అధ్యక్షులు శ్రీ భవాని శంకర్ , నవజీవన్ వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# న్యూ లక్ష్మీపురం కెజిబివి హాస్టల్‌లో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముదిగొండ, నవంబర్ 8 (నీలగిరి వార్త):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఆనందంగా జరుపుకున్నారు. గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కెజిబివి హాస్టల్‌లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే ప్యాడ్లు, పెన్లు అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సహాయం చేసిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మల్ల లక్ష్మీ, మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య, కొట్టే శ్రీనివాసరావు, ఖాసీం బాబు, ఊరుకొండ రాజు, గడ్డం బాబు, సయ్యద్ రఫీ, కన్నోజు నాగచారి, చెరుకూరి నాగేశ్వరరావు, బట్టు బసవయ్య, వాకదాని రాంబాబు, పేరం వీరబాబు, మార్తి సురేష్, యలమద్ది ప్రశాంత్, గండు సురేష్, అచ్యుత్ రావు, పెద్దపొంగు శ్రీకాంత్, పల్లెపొంగు నాగేంద్రబాబు, మహ్మద్ నసీర్, సోందు పాషా, అయిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఖచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీనే..

## శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికలలో కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీ నే అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేసారు. ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా శని వారం రోజు ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్ లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన నిర్వహించిన రోడ్ షో కు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు తో కలిసి హాజరైన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్యక్రమం లో భాగంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లో లేరు. వాళ్ళు ఇచ్చిన 420 హామీలను ప్రశ్నిస్తూ ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ మంత్రులను సైతం ప్రశ్నిస్తూ వెనక్కి పంపిస్తున్నారు. కచ్చితంగా ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పి తీరుతారు.అడుగడుగునా జనాలు హారతులతో మా అభ్యర్థి ని స్వాగతం పలుకుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా ఎగురాబోయేది బిఆర్ఎస్ జెండా నే అని తెలియజేశారు.



# ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేయర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నగర మేయర్ గుండు సుధారాణి శనివారం హైదరాబాదులో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీ ణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క, రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన

## అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి శనివారం పరిశీలించారు. ధర్మసాగర్ మండలం ఉనికి చర్ల, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నిర్వా హకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అమ్మకానికి ధాన్యాన్ని తీసుకు వచ్చిన రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, కొనుగోలు ప్రక్రియ సంబంధించిన వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సూచించారు.

# గోకినేపల్లిలో సైడ్ డ్రైన్ నిర్మాణ పనుల పర్యవేక్షణ

**ముదిగొండ, నవంబర్ 8,నీలగిరి వార్త:**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గోకి నేపల్లి గ్రామంలో వాగదాని వెంకట నారాయణ ఇంటి నుండి ముత్యాలమ్మ గుడి వరకు సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మీగడ శ్రీనివాసరావు, మీగడ నాగేశ్వరరావు, పొన్నం రమేష్, సారంగి సతీష్, గింజూపల్లి రామారావు, ఆవుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి కి వ్యతిరేకంగా జరిగే కార్యక్రమంలో భాగస్వాములు కండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



ఈనెల 11న జగద్గిరిగుట్టలో గంజాయి కి వ్యతిరేకంగా జరిగే సమావేశానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్పిలుపు నిచ్చారు. నేడు గంజాయి వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాలలో ఉదయం వ్యాయామం కోసం వచ్చే వారిని కలిసి సమావేశం కరపత్రాలను ఇచ్చి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో గంజాయి లేకుండా చేయడానికి అన్ని బస్తీల కమిటీలను బస్తి పెద్దలను ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామని అందులో మీరు కూడా భాగస్వామి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తే గంజాయి అమ్మే వారికి ఒక హెచ్చరికగా వెళ్తుంది కావున భాగస్వాములు కావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ రావు, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు బాబు, యువజన నాయకులు జంబు, కనకారావు పాల్గొన్నారు.

## బీసీ ఐక్యవేదిక కార్యవర్గ సమావేశంలో నూతన ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్...

### నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. భవిష్య ప్రణాళిక సమాలోచనలు రాబోవు సంస్థ గత స్థానిక ఎన్నికలు జిహెచ్ఎంసి మున్సిపల్ ఎన్నికల గురించి సుదీర్ఘంగా చర్చించటం జరిగింది అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు అందరూ ఏకమై ఐకమత్యంతో ఎస్సీ ఎస్టీ మైనార్టీల సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధించాలని కార్యవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగింది విద్యా ఉద్యోగం ఉపాధి, వైద్యం లక్షలు లక్షల ఖర్చు ఉన్నందున, ఉచిత విద్య ఉచిత వైద్యం కల్పించాలని పేదరిక నిర్మూలనలో భాగంగా రోటి కప్పుడా మఖాన్ ఉపాధి ద్వారా కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. కార్యవర్గం సమీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బిసి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్ ని నియమించి, నియామక పత్రం ను అధ్యక్షులైన బేరి రామచందర్ యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల అధ్యక్షులు మధు యాదవ్, ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, అతిథిగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు, పాములేటి యాదవ్, సినీ ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కొల్లూరు డబల్ బెడ్ రూమ్ ప్రచారంలో

### పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సముదాయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్ని అడిగి తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించుతున్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ,మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి . గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్ గ్రేవియార్డ్ (స్మశానవాటిక) లేకపోవడం అని ప్రజలు నాయకుల దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలియజేసి వారి సమస్యను సత్వరమే పరిష్కారం దిశగా ఈరోజు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వ మతాలను సమాన దృష్టితో చూస్తుందని దానిలో భాగంగా ఇక్కడ హిందూ,ముస్లిం,క్రిస్టియన్ వర్గాలకు సమాన గౌరవం ఇస్తూ అన్ని కులాల వారికి వేరువేరుగా స్మశానవాటికలు ఏర్పాటు చేస్తుందని అది కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని తెలపడం జరిగింది.



## వీరశైవ లింగాయత్ సమాజం పాదయాత్ర , అయ్యప్ప మహా పడిపూజ..

### పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, ఎం.డి.ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్.

**పటాన్‌చెరు నీలగిరివార్త..**

శనివారంరోజు పటాన్‌చెరులో లోక కళ్యాణార్థం బీరంగూడ వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బీరంగూడ నుండి గణేష్ గడ్డ దేవాలయం వరకు నిర్వహించిన పాదయాత్రలో భాగంగా, పటాన్‌చెరులోని బసవేశ్వర విగ్రహం వద్ద పాదయాత్ర చేస్తున్న వీరశైవ లింగాయత్ భక్తులకు మాదిరి పృథ్వీరాజ్ శాలువాల తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణార్థం మీరు నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో సుధాకర్ గురుస్వామి, వీరశైవ లింగాయత్ సమాజం పటాన్‌చెరువు పెద్దలు ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని నందన్ రతన్ ప్రైడ్ కాలనీలో వెంకట్రావు స్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధుసూదన్ ఎం డి ఆర్ ఫౌండేషన్ టీమ్ కూడా పూజలో పాల్గొన్నారు.



## హర్మన్‌ప్రీత్ కౌర్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్న ఓమాక్స్..

**హైదరాబాద్ నీలగిరి వార్త :**

సమాజ అభివృద్ధి, ఆర్థిక అవకాశాలు మరియు దేశ నిర్మాణంలో క్రీడలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కీలక పాత్రపై తన నమ్మకాన్ని ప్రతిబింబిస్తూ, ఓమాక్స్ భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను తన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. ఇది కేవలం సాంప్రదాయ సెలబ్రిటీల ఒప్పందం కాదు, నాయకత్వం, పట్టుదల, ప్రతిభ సరైన వేదికతో సంతృప్తికరమైన కెరీర్‌ను సాధించగలదనే నమ్మకాన్ని ప్రదర్శిస్తుంది. హర్మన్‌ప్రీత్ ఒమాక్స్ భాగస్వామ్యం క్రీడలకు సహాయక మౌలిక సదుపాయాలను నిర్మించాలనే వారి లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంది, తద్వారా అథ్లెట్లు అభివృద్ధి చెందుతూనే ఉంటారు. గత సంవత్సరం, ఒమాక్స్ క్రీడలు, విశ్రాంతి, సంస్కృతికి ఒక-స్టాప్ గమ్యస్థానం అయిన ఒమాక్స్ స్టేట్‌ను ప్రారంభించింది. ఈ సంవత్సరం, హర్మన్ ప్రీత్ సింగ్‌తో వారి భాగస్వామ్యం ప్రతిభను పెంపొందించడానికి , బలమైన సౌకర్యాలు కార్యక్రమాల ద్వారా వారిని కెరీర్‌లకు సిద్ధం చేయడానికి వారి నిబద్ధతను ప్రదర్శిస్తుంది. భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్‌ను గెలుచు కోవ డం ద్వారా చరిత్ర సృష్టించినందున, ఈ విజయాన్ని జరుపుకోవడానికి, క్రీడకు మద్దతు ఇవ్వడానికి ఒమాక్స్ మొత్తం దేశంతో నిలుస్తుంది.దీనికి సంబంధించి హర్మన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, "నేను పంజాబ్ నుండి వచ్చాను, కాబట్టి ఇక్కడి ప్రజలతో మరియు ప్రదేశాలతో నాకు ఎల్లప్పుడూ లోతైన సంబంధం ఉంది. పంజాబ్‌లో ఒమాక్స్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధి నాకు ప్రజలకు, ముఖ్యంగా యువతరానికి ఆశను కలిగిస్తుంది. పంజాబ్‌కు మించి, ఢిల్లీలోని ఒమాక్స్ ఎస్టేట్ వంటి ప్రాజెక్టులు మెరుగైన మౌలిక సదుపాయాలు క్రీడలను ఎలా ప్రోత్సహిస్తాయో , ప్రతిభ వృద్ధి చెందడానికి వేదికలను ఎలా అందిస్తుందో ప్రదర్శిస్తాయి. ఒమాక్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నందుకు నేను గర్వపడు తున్నాను. నేను ఈ కంపెనీకి మద్దతు ఇస్తున్నాను. యువతకు సాధికారత కల్పించడం, సంఘాలను బలోపేతం చేయడం యువత కలలు కనే వారి కలలను సాధించగలిగేలా మౌలిక సదుపాయాలను నిర్మించడంలో నేను నమ్ముతాను.ఓమాక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మోహిత్ గోయల్ మాట్లాడుతూ, "హర్మన్‌ప్రీత్ సింగ్‌ను మేము ఒమాక్స్ కుటుంబానికి స్వాగతిస్తున్నాము. అతని నాయకత్వం, అంకితభావం మరియు స్ఫూర్తిదాయక సామర్థ్యాలు ఒమాక్స్ వృద్ధికి నిబద్ధతతో సరిపోతాయి. ఈ భాగస్వామ్యం క్రీడలను ప్రోత్సహించే వేదికలను నిర్మించడం, క్రీడలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు స్థానిక సమాజాలను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. 140 సంవత్సరాలకు పైగా తర్వాత దేశ రాజధానిలో కొత్త అంతర్జాతీయ-ప్రామాణిక క్రికెట్ స్టేడియంను అందించడం మా దార్శనికతకు అపూర్వమైన ఫలితం, ఇది నగరానికి భారతీయ క్రీడలకు ఒక ప్రధాన మైలురాయి.ద్వారకలోని ఓమాక్స్ ఎస్టేట్, ఓమాక్స్ న్యూ చండీగఢ్, చాందినీ చౌక్‌లోని ఓమాక్స్ చౌక్ మరియు పిపిపి మరియు ఉమ్మడి అభివృద్ధి నమూనాలపై దృష్టి సారించిన బి-టుగెదర్ వంటి కొత్త వెంచర్ వంటి దాని ల్యాండ్‌మార్క్ ప్రాజెక్టులలో ఒమాక్స్ సమగ్ర అభివృద్ధిని కొనసాగిస్తోంది. ఈ ప్రాజెక్టులు జీవన శైలి, వాణిజ్యం , కమ్యూనిటీ అనుభవాల సజావుగా మిశ్రమాన్ని అందిస్తాయి. ప్రతి ప్రాజెక్ట్ స్థానిక అభివృద్ధి మరియు సాంస్కృతిక నిశ్చితార్థాన్ని పెంపొందించే ప్రదేశాలను సృష్టించే ఒమాక్స్ తత్వాన్ని ప్రదర్శిస్తుంది. ఒమాక్స్ ఎస్టేట్ పట్టణ మౌలిక సదుపాయాలతో కలిపి ఉల్లాస భరితమైన అభివృద్ధిని ప్రదర్శిస్తుంది. ఒమాక్స్ న్యూ చండీగఢ్ అనేది ఆధునిక సమాజ జీవనాన్ని ప్రోత్సహించే ఒక నమూనా టౌన్‌షిప్. ఒమాక్స్ చౌక్ ఢిల్లీలోని అత్యంత ప్రతిష్టాత్మక మార్కెట్లలో ఒకదానిలో ప్రపంచ స్థాయి సౌకర్యాలను పరిచయం చేస్తుంది. మరియు బి-టుగెదర్ అనేది ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల మధ్య సహకారానికి ఒక భవిష్యత్తు-దృష్టి విధానం. ఈ ప్రాజెక్టులన్నీ భారతదేశంలో సాంస్కృతిక, సామాజిక , ఆర్థిక పురోగతిని నడిపించే ప్రదేశాలను సృష్టించడంలో ఒమాక్స్ యొక్క నిబద్ధతను ఉదహరిస్తాయి.ఒమాక్స్ హర్మన్‌ప్రీత్ కౌర్




మధ్య ఈ సహకారంలో అథ్లెట్ అభివృద్ధి కార్యక్రమాలు, అట్టడుగు వర్గాలకు చేరువ కావడం, కమ్యూనిటీ ఈవెంట్‌లు మరియు అవగాహన ప్రచారాలు ఉన్నాయి, ఇవి క్రీడలను సాధికారత సాధనంగా మరియు ఆచరణీయమైన కెరీర్‌గా ప్రోత్సహిస్తాయి. మహిళల సాధికారత మరియు క్రీడలలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచడం, యువతులు తమ లక్ష్యాలను నమ్మకంగా కొనసాగించడానికి ప్రేరణ ఇవ్వడంపై దృష్టి ఉంటుంది. ఈ భాగస్వామ్యం క్రీడలు, విశ్రాంతి మరియు జీవనోపాధి అవకాశాలను కలుపుకొని మిశ్రమ వినియోగ అభివృద్ధిని సృష్టించడానికి ఒమాక్స్ ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకవెళుతుంది, మెరుగైన క్రీడా సౌకర్యాల ప్రయోజనాలు ఉన్నత క్రీడాకారులకు మాత్రమే కాకుండా మొత్తం సమాజానికి విస్తరిస్తాయని తెలిపారు.

## కైదమ్మ కుంట చెరువును సుందరశోభితవనంగా తీర్చిదిద్దుతాము..

### పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరికరణ, పునరుద్ధరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది అని అన్నారు. కైదమ్మ కుంట చెరువు కు నేటి తో దశ దిశ మారినది అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగినది అని, మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుగా తీర్చిదిద్దడమే ధ్యేయం గా పని చేసి నిరూపించడం జరుగుతుంది అని ,చెరువు పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూప దృశ్యకావ్యం గా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని, సమాజ హితం ,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని, సాఫ్ట్ వేర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ యూ జి డి నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ



ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం, చెరువు యొక్క అలుగు నిర్మాణము , చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ , అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు .అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువును సుందరవనం గా,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువుల ను సంరక్షిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు .చెరువుల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీతెలియచేసారు. చెరువు లో మురుగు నీరు కలవకుండా చెరువు చుట్టూ ప్రత్యేకంగా యూ జి డి పైప్ లైన్ నిర్మాణము చేపడుతున్నాం అని , దీని ద్వారా మురుగు నీరు మల్లింపు ప్రక్రియ చేపట్టి చెరువు లో ఎటువంటి కలుషిత నీరు కలవకుండా స్వచ్ఛమైన సుజల మంచి నీరు చెరువులో చేరేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ,పనులు త్వరితగతిన చేపట్టి త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు మరియు ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవలని, చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య నాయకులు వెంకటేష్ గౌడ్, సుదేశ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తురకచెరువు పరిసర ప్రాంతాల క్లీనింగ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని నిజాంపేట బండారి లేఔట్ లోని లినిజాం తలాబ్ -తురకచెరువు పరిసర ప్రాంతాల క్లీనింగ్ కార్యక్రమాన్ని లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ -సేవ్ తురకచెరువు కార్యక్రమంలో భాగంగా ఈరోజు చెరువు పరిసర ప్రాంతాలను ఓరాకిల్ వాలంటరీ బృందంతో కలసి క్లీనింగ్ చేపట్టడం జరిగిందని దాదాపు 52 ఎకరాలలో విస్తరించి ఉన్న ఒకప్పటి మంచినీటి కోసం ఉపయోగించిన తుర్క చెరువు ఇప్పుడు గుర్రపు డెక్క తో దుర్గంధంగా మారిందని 2020 వరకు ఈ చెరువు గట్టుపైన బండారి లేఔట్ కాలనీ ప్రజలు వాకింగ్ కోసం ఉపయోగించే వారిని కానీ చెరువుగట్టుపైన పిచ్చి మొక్కలు పెరగడం , ప్లాస్టిక్ ఇతర చెత్తాచెదారంతో ప్రస్తుతం తుర్కచెరువు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని చెరువు పరిసర ప్రాంతాల్లోని అపార్ట్మెంట్ వాసులందరూ కూడా ప్లాస్టిక్ ఇతర వ్యర్థ పదార్థాలను చెరువులో వేయకుండా చూడడంతో పాటుగా ఇతరులకు అవేర్నెస్ కార్యక్రమంతో ముందుకు వెళ్ళి




నప్పుడే భావితరాలకు తురకచెరువును మనము అందించిన వాళ్ళమవుతామని చెరువులను కాపాడడం పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు అదేవిధంగా లేక్ క్లీనింగ్ కార్యక్రమంలో పాలుపంచుకున్న ఓరాకిల్ వాలంటరీ బృందానికి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికులకు ఎల్ జి ఎఫ్ ఫౌండర్ చైర్మన్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేయడంతో పాటుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓరాకిల్ వాలంటరీ బృందంతో పాటుగా దాసి నాగరాజు,సచిన్, ప్రసాద్, రామకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, చందు, త్రినాథ్ , ఎన్ ఆర్ కే ముదిరాజ్, ఈశ్వరరావు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి అన్న కూతురు వివాహ వేడుకలో పామేన భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



నూతన వధూవరులను ఆశీర్వదించిన భీమ్ భరత్ -అనంతరం భీమ్ భరత్ ను ఆప్యాయంగా పలకరించిన సీఎం అన్న తిరుపతిరెడ్డి. :తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అన్న (తిరుపతి రెడ్డి )కూతురు వివాహ వేడుకల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,కంటెస్టెడ్ ఎమ్మెల్యే పామేన భీమ్ భరత్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తిరుపతి రెడ్డి పామేన భీమ్ భరత్ తో ప్రేమ పూర్వకంగా మాట్లాడారు. వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , షాబాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య నర్సింలు , చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి , సంతోష్ రెడ్డి , చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి , రాజు తదితర నాయకులు ఉన్నారు...

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

## పోలీస్ డిపార్ట్మెంట్ లో నేను ఉన్నత స్థాయిలో ఉండడం ఉపాధ్యాయులదే... సూర్యాపేట ఎస్పీ నరసింహ

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 8:**

చండూరు మండల కేంద్రంలోని డాన్ బాస్కో జూనియర్ కళాశాలలో కళాశాల స్థాపించి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థి అయిన ప్రస్తుత సూర్యాపేట ఎస్పీ కొత్తపల్లి నరసింహ మాట్లాడుతూ.. ఈ కాలేజీలో చదవడం వల్లనే పోలీస్ డిపార్ట్మెంట్లో ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ఇందుకు కారణం చదువు చెప్పిన ఉపాధ్యాయులేనని, విద్యార్థులకు జ్ఞానం, మార్గదర్శకత్వం అందించి, వారి జీవితాలను ప్రభావితం చేస్తారని అన్నారు. కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, సమాజంలో విలువలతో కూడిన పౌరులుగా ఎదగడానికి సహాయపడతారన్నారు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిధని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ విల్సన్ మాట్లాడుతూ తాను కూడా ఈ కళాశాల పూర్వ విద్యార్థి కావడం తన పూర్వ జన్మ సుకృతం అని, నేడు ఈ కళాశాల పూర్వ విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో, సామాజిక వ్యవస్థలో, వాణిజ్య, రాజ కీయ, వ్యవసాయ, ప్రయివేట్ రంగాలలో అద్భుతమైన



సేవలు అందిస్తూ, గొప్ప వ్యక్తులుగా, ఉత్తమ పౌరులుగా తమ సేవలను అందిస్తూ ఉండటం గొప్ప విషయం గా కొనియాడారు. కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థులకు స్వాగతం పలికి శాలువాలు కప్పిఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, గచ్చిబౌళి సి.ఐ క్రాంతి, దోటి వెంకన్న, కోడి వెంకన్న, మల్లేష్, ఎస్సైరావిరాళ శ్రీను,,సిలివేరు రాజు, ఎస్సైశాంతం రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోడీపై తిరగబడాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 8:**

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు కార్మికులంతా సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.శనివారం చండూరు మండల కేంద్రంలో నిర్వహించిన సిఐటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐక్యత పోరాటం నినాదంతో 1970 లో సిఐటియు ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడం కోసం వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు.బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడు దారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు.రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై నవంబర్ 26న, రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర



కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు.కార్మిక వర్గ సమస్యల పై చర్చించడానికి నవంబర్ 29,30 తేదీలలో నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. కత్తుల సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, మండల కన్వీనర్లు ధనంజయ, సునీత, నాయకులు వెంకటేశం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

## బీ.సీ.విద్యార్థిసంఘంజాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్

## బీ.సీ.విద్యార్థిసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 8**

మునగాల:కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి యువనేత వల్లాల నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీ.సీ.విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ శనివారం నాడు జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం యూసఫ్ గూడా డివిజన్లో ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా వారు నవీన్ యాదవ్ యువకుడని పేదల కష్టాలు తెలిసినవాడని ప్రజాక్షేత్రంలో ఆయన ప్రజలకు సేవ చేసిన గుణాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చిందని నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ అభివృద్ధికి నవీన్ యాదవ్, గెలుపు కీలకమనివారన్నారు, ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లానాయకులు జనబోయిన గురువయ్య కట్టబోయిన గోపికృష్ణ సాదం గంగయ్య,సైదేశ్వరరావు,ఎస్ కే తానేష, తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 13న అయ్యప్పస్వామి మహాపడిపూజ,అగ్నిగుండ ప్రవేశం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 8**

మునగాల: ఈనెల 13న మండల పరిధిలోని బరాఖాతీగూడెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వరస్వామిదేవాలయం నందు,అయ్యప్పస్వామిమహా పడిపూజ, అగ్నిగుండ ప్రవేశం జరగనున్నట్లు అన్నం శ్రీను గురుస్వామి,కుందురు పుల్లారెడ్డి గురుస్వాములు తెలిపారు. శనివారం మహాపడిపూజ కరపత్రంను అయ్యప్ప స్వామి మాలదారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈనెల 11న గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు, 13న ఉదయం పీఠం వద్ద స్వామి అష్టోత్తర సహస్ర నామర్చన, మద్యాహ్నం అగ్నిగుండ భూమిపూజ, అగ్నిగుండ అంకురార్పన, రాత్రి 9 గంటలకు దీక్ష తీసుకున్న స్వాములతో అయ్యప్పస్వామి అగ్నిగుండ ప్రవేశం, పడిపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పూజ కార్యక్రమాలను మడత రవి గురుస్వామి, పురోహితులు వారణాసి బుచ్చిరామయ్య, దేవాలయ అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు, రామలయ దేవాలయ అర్చకులు రెంటాల వెంకటేశ్వరస్వామి, గాయకుడు చెవుల భరత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి మాలలు ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో అయ్యప్పస్వామిమాలదారులు అలుగుబెల్లి కరుణాకర్రెడ్డి, చెవుల భరత్, అన్నం వీరయ్య, బాణోతు సురేష్నాయక్, బోనాల శ్రీధర్, మధు,బాలాజీ,అక్కినపల్లి సత్యం, గజని, దోమల నరేష్, మండవ ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.



# 40 లక్షల రూపాయల సింగిల్ ప్రీమియం

**దేవరకొండ నీలగిరి వార్త**



వృత్తియే దైవంగా నిరంతరం విశేష సేవలు అందిస్తూ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ డెవలప్మెంట్ ఆఫీసర్ పి.శంకర్ సహకారంతో దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో సింగిల్ ప్రీమియం 40 లక్షల రూపాయలు 2025 - 26 సంవత్సరానికి గాను నాలుగు సార్లు ఎం డి ఆర్ టీ సాధించిన ఇమ్మడి భద్రయ్య ను బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్, డెవలప్మెంట్ ఆఫీసర్ పి . శంకర్ శుక్రవారం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు బిక్ష

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమద నారాయణరెడ్డి శోభారాణిల 8 వేల రూపాయల ఆర్థిక సహాయంతో స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ గౌరవ అధ్యక్షులు చిలివేరు చంద్రమౌళి స్వామి మాట్లాడుతూ ఇలాంటి అన్నదాతలను మరింత మంది ముందుకు వచ్చి అన్నదానం చేయాలని కోరారు. ఈ సందర్భంగా దంపతులను ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా అన్నదానం బహు గొప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జెడ్ సి వనం శ్రీనివాసులు లయన్స్ సభ్యులు అయ్యప్ప స్వామి మాలాధారణ గావించిన గురుస్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండమల్లేపల్లి పట్టణంలో గల సంత నందు చోటుచేసుకుంది. కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన జటమోని నరసింహా అనే వ్యక్తి రాత్రి కాపులధారుగా విధులు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఇటీవల అతని కుటుంబంలో కుమారుడు కోడలు మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. అయినప్పటికీ నరసింహా చాలా సార్లు కూతురు కోడలికి నచ్చచెప్పుతూ కలిసి కాపురం చేసుకోవాలని పలుమార్లు చెప్పడం జరిగింది. అయినప్పటికీ వారిలో మార్పు రాకపోవడంతో మనస్థాపానికి గురైన నరసింహా ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని శివ పరీక్షలు నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజ్మీర్ రమేష్ తెలిపారు.

# అన్నదానం మహాదానం: గురుస్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చౌరస్తా నందు గల శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం రోజున మండల కేంద్రానికి చెందిన జూలూరు రాజు - సావిత్రి దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జూలూరు రాజు - సావిత్రి దంపతులకు అయ్యప్ప స్వాములు శాలువాతో సన్మానం చేశారు. కొండమల్లేపల్లి నందు గల అయ్యప్ప దీక్ష స్వాములకు ప్రతిరోజు దేవాలయం నందు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అన్నదానం మహాదానం కావున ఇంతటి మంచి కార్యక్రమము నందు భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొనవలసిన భక్తులు ఆలయ కమిటీకి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, భూతరాజు సత్తయ్య, గుమ్మడవల్లి జనార్ధన్, బత్తుల జంగయ్య, బత్తుల విజయ్, బోడ నగేష్, కుంభం రవి, రెడ్డి మల్ల శ్రీను, ఇమ్మడి రమేష్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మల్లేపల్లి చౌరస్తా నందు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ గారి ఆదేశాల మేరకు కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. చౌరస్తా నందు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి, కైసర్ ఖాన్, మాడుగుల యాదగిరి, బాల్ సింగ్, నీలం శ్రీను తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.



# మునగాల ఎస్సీ బాలికల హాస్టల్ తనిఖీచేసి"విద్యార్థులతో భోజనం చేసిన"ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 8**



మునగాల:మండలకేంద్రంలోని స్థానిక ఎస్సీ గర్ల్స్ హాస్టల్ నందు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్ దయాల్, శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా హాస్టల్ తనిఖీ చేశారు,ఈసందర్భంగా ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశానుసారం మెనూ పాటించాలని, విద్యార్థినిలు మంచిగా చదువుకొని, కష్టపడి ఉన్నత చదువులుచదివి మంచి ప్రయోజకులుకావాలని ఈ సందర్భంగా సూచించారు, విద్యార్థులతోపాటు హాస్టల్ లో రాత్రి భోజనంచేశారు,హాస్టల్లో విద్యార్థుల హాజరు, మెనూ, హాస్టల్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు,వారివెంట హాస్టల్ వార్డెన్ నీలమ్మ, హాస్టల్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వైభవంగా నిర్వహించిన 108 కుండలముల గాయత్రి జ్ఞాన మహా యజ్ఞం శనివారంతో ముగిసింది.

గాయత్రి పరివారం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రెండు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన 108 కుండలముల గాయత్రి జ్ఞాన మహా యజ్ఞం శనివారంతో ముగిసింది. స్థానిక సాగర్ రోడ్ నందు గల వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన ఈ క్రతువులో హరిద్వార్ నుంచి వచ్చిన గురువులు యజ్ఞం క్రతువులు ఘనంగా నిర్వహించారు. యజ్ఞం వలన పర్యావరణము శుద్ధి అవుతుందని, జీవ ప్రాణకోటికి మంచి జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు యజ్ఞం యొక్క ప్రాశస్త్యాన్ని భక్తులకు క్షుణ్ణంగా వివరించారు. పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల మండలాలకు చెందిన సుమారు రెండు వేలకు పైగా భక్తులు పాల్గొన్నారు. యజ్ఞము అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లిలో ఏడాదికాలంగా నిత్యం గాయత్రి యజ్ఞం నిర్వహిస్తున్న గాయత్రి పరివార్ సభ్యులను పలువురు ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన కుషాల్, విజయ్ అన్నదమ్ములు సుమారు 350 గజాల స్థలంలో గాయత్రి ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్, శ్రీశైలం, వింజమూరు చంద్రమౌళి, సత్యనారాయణ, నాగార్జున రెడ్డి, దాచేపల్లి వెంకటేశ్వర్లు, ఏరుకొండ రాము, జగన్, మారం వెంకన్న, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నేలకొండపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు కార్యక్రమము మాజీ సర్పంచి రాయపూడి నవీన్, రెడ్డి మల్ల బాబు రెడ్డి, కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు కార్యక్రమం నిర్వహించినారు.. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కనుమర్లపూడి రమేష్, పాల్గొన్న నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జెర్రి పోతుల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుడి బోయన వెంకటేశ్వర్లు మాజీ ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు %అఠ్బఎ% అధ్యక్షులు మామిడి కృష్ణ మాజీ వార్డు మెంబర్ చెరుకు రంగయ్య మాజీ ఎంపీటీసీ గుడిపాటి ముక్కంటి చిదుముల జాన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రామకృష్ణ కొండ బాల రాంబాబు సత్యం మేస్త్రి కొండా ఉపేందర్ కైలాసపు వెంకటేశ్వర్లు అయితేనబోయిన శీను ఎడవల్లి హుస్సన్ రాం భాస్కర్ కడియాల నరేష్ గోనగుంట్ల కోటేశ్వరరావు బైరు లక్ష్మీనారాయణ మీసా నాగేశ్వరరావు చంద్రం తదితరులు పాల్గొన్నారు..



## కేంద్ర మంత్రులతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఎర్రగడ్డ డివిజన్ మోతినగర్ లో జూబ్లీహిల్స్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కొరకు కార్నర్ మీటింగ్ ఏర్పాటు చెయ్యగా ముఖ్య అతిధిగా కేంద్ర సాంస్కృతిక పర్యాటక మంత్రివర్యులు శ్రీ గజేంద్ర సింగ్ శేఖవత్ కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి తో మీటింగ్ లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఈ సమావేశం లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు , మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు , కొండేటి శ్రీధర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి , వరంగల్ జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వరంగల్ నగరంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ని సీనియర్ నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోచం మైదాన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57 వ జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ కేకు కట్ చేసినారు పేదలకు పండ్లు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి,బస్వరాజు శ్రీమాన్, కార్పొరేటర్లు గుండేటి నరేందర్ ,తత్తర లక్ష్మణ్ ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ , జన్ను రవి, జన్ను ఆరోన్. గోరంట్ల రాజు ,శ్రీనివాస్ ,%వీ ఐ% జహీర్, బల్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.





## వరద ముంపు లో సేవలు అందించిన పారిశుద్ధ్య సిబ్బంది డ్రైవర్ లకు ప్రోత్సాహకాలు

నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

పారిశుద్ధ్య సిబ్బంది, డ్రైవర్ లకు రూ. వెయ్యి అందజేయాలని నిర్ణయం.

పారిశుద్ధ్య సిబ్బంది రెండు సార్లు హాజరు నమోదు చేసేలా చర్యలు.

హార్టికల్చర్, నీటి సరఫరా సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందికి జీ.ఓ నెం.16 ప్రకారం వేతనాలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరద ముంపు లో విస్తృతమైన సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పారిశుద్ధ్య సిబ్బంది, డ్రైవర్ లకు వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లునగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు నేడొక సంయుక్త ప్రకటనలు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కమిషనర్ తాను ఇందుకోసం చర్యలు చేపట్టి సిబ్బందికి ప్రోత్సాహకం అందేలా చూస్తామని ,ఇదే క్రమం లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో హార్టికల్చర్, నీటి సరఫరా లో పనిచేసే సిబ్బంది కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారంగా (జీ ఓ నెం.16 ప్రకారం) మలేరియా విభాగ సిబ్బందికి పెంచిన విధం గా పెండింగ్ అప్రూవల్ చేసి చెల్లించడం జరుగుతుందని, జవాన్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారికి కూడా స్కిల్డ్ లేబర్ కింద కౌన్సిల్ ద్వారా అప్రూవల్ తీసుకుని జీ ఓ నెం.16 ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుందని, బల్దియా కు చెందిన భారీ (హెవీ వెహికిల్స్) వాహనాలు నడిపే సిబ్బంది వేతనాల పెంపు కోసం గతం లోనే ప్రతిపాదించిన ఫైల్ కు కౌన్సిల్ ఆమోదం తెలుపడం జరిగిందని, ఈ క్రమంలో వారికి కూడా వేతనాలు పెంచడం జరుగుతుందని, కార్మికులకు సంబంధించిన సమస్యలను తీరుస్తామని, 61 సం. లు పైబడి అనారోగ్యానికి గురైన సిబ్బందికి మెడికల్ గ్రౌండ్స్ లో భాగంగా వారి స్వీయ ఆమోదం మేరకు వారి కుటుంబీకులను విధుల్లో కి తీసుకోవడం జరుగుతుందని, ఇందుకోసం తేదీని త్వరలో ప్రకటిస్తామని, సంవత్సరంలో మూడు కాలాలకు అనుగుణంగా వర్షాకాలంలో సిబ్బందికి రెయిన్ కోట్ లు అందించడం, చలికాలంలో స్వెట్టర్ లు (చలి కోట్లు), దుప్పట్లు, వేసవి కాలంలో టోపీలు అందిస్తున్నామని, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది రక్షణ కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు (పి పి ఈ కిట్లు) క్రమం తప్పకుండా అందజేస్తున్నామని, చలికాలం మొదలైనందున త్వరలో స్వెటర్లు అందజేస్తామని, ఇందుకోసం అధికారులు సమగ్ర సమాచారంతో ఫైల్స్ ను తయారు చేసి వెంటనే ఆమోదం కోసం పంపాలని ఆదేశించామని తెలిపారు. ఇవే కాకుండా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తి స్థాయి లో పరిష్కరించాలనే సంకల్పం తో గతంలో మాదిరిగా రెండు (షిఫ్టు) పూటలు (ఉదయం, మధ్యాహ్నం) మాత్రమే బయోమెట్రిక్ అటెండెన్స్ వేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి



చెందిన కార్మికులకు కార్పొరేషన్ తరపున చేయూత అందిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వం తరపు నుండి కూడ నష్టపరిహారం అందేలా చూస్తామని, ఇందుకోసం ప్రభుత్వానికి లేఖ రాశామని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కార్పొరేట్ ఆసుపత్రుల తో సమన్వయం చేసుకుంటూ అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం తో పాటు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల సహకారం తో పారిశుద్ధ్య సిబ్బందికి సంపూర్ణ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.

## డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొందిన డాక్టర్ కంచ ప్రసాద్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన డాక్టర్ కంచ ప్రసాద్ కి డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పదోన్నతి ఇచ్చి ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు కం 13వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి గా హైదరాబాద్ లో నియామకం చేసినారు. కంచ ప్రసాద్ రంగశాయిపేటలో హైస్కూల్, ఇంటర్ విద్యను పూర్తి చేసుకుని వరంగల్లో డిగ్రీ తోపాటు కాకతీయ యూనివర్సిటీ నుండి ఎల్ ఎల్ బి, గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో ఎల్ ఎల్ ఎం విద్యను పూర్తి చేసుకున్నాడు.2010 వ సంవత్సరంలో హుస్నాబాద్ లో జూనియర్ సివిల్ జడ్జిగా నియమితులై హుజురాబాద్, బెల్లంపల్లిలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహించినారు. అనంతరం 2019 వసంవత్సరంలో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది ఆదిలాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా, కరీంనగర్, జగిత్యాల జిల్లాలతో పాటు, ప్రస్తుతం పదవ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గా సికింద్రాబాద్లో విధులను నిర్వహిస్తున్నాడు. ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలోనే పదోన్నతి లభించడం జరిగినది. కంచ ప్రసాద్ న్యాయశాస్త్ర విభాగంలో జువైనల్ జస్టిస్ సిస్టం ఇన్ ఇండియా ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఫంక్షనింగ్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం మీద రీసెర్చ్ చేసి థీసిస్ సమర్పించినందుకు గాను ఇటీవల కాకతీయ యూనివర్సిటీ వారు కంచ ప్రసాద్ గారికి డాక్టరేట్ అవార్డును రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ప్రధానం చేసినారు.మా ప్రాంత వాస్తవ్యుడు డాక్టర్ కంచ ప్రసాద్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొంది మంగళవారం రోజున హైదరాబాదు ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు కం 13వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగా బాధ్యతలు స్వీకరిస్తున్నందున 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మా ప్రాంత వాస్తవ్యుడు కావడం మాకు చాలా సంతోషకరమని ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ కంచ ప్రసాద్ గారికి వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎలుకుర్తి ఆనంద్ మోహన్, 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, రంగసాయిపేటలోని కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహరాములు, ప్రగతి పరపతి సంఘం అధ్యక్షులు కంచ సాంబయ్య, మిత్ర పరపతి సంఘం అధ్యక్షులు చిగిరి కుమార్ లతో పాటు మిత్రులు బుక్క సతీష్ కుమార్, దామెరకొండ కరుణాకర్, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, బివి రామకృష్ణ ప్రసాద్, శివారపు సురేష్ బాబు, దేవులపల్లి కమలాకర్, మండల హేమంత్, చందా



దామోదర్, బక్కి శ్యామ్, శంకేసి గణేష్, శంకేసి సుధాకర్, కొక్కొండ భాస్కర్, మాడుగుల రాజ్ కుమార్, పాలడుగుల హరికుమార్, బక్కి రాజేందర్, కంచ రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## దొరల గడీలల్లో బందీ అయిన తెలంగాణకు రేవంత్ రెడ్డి పోరాటంతోనే విముక్తి

కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, నారగోని స్వప్న-మురళీ గౌడ్.వరంగల్ చౌరస్తాలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆంధ్ర కబంధహస్తాల నుండి విముక్తి లభించిన తెలంగాణ దొరల గడీలో బందీ అయిందని, దొరల గడీలల్లో బందీ అయిన తెలంగాణకు రేవంత్ రెడ్డి పోరాట పట్టిన వలనే విముక్తి లభించిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ మహిళా నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్ దంపతులు అన్నారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొండా దంపతుల ఆదేశానుసారం వరంగల్ చౌరస్తాలో ఘనంగా జన్మదిన వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణీ చేసి, కార్మికులకు దుప్పట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని వెలమ దొరలు అధికారాన్ని చేజిక్కించుకుని నిలువెత్తు దోపిడి చేసి తెలంగాణను లూటీ చేశారని, మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి తీసుకెళ్లి, తెలంగాణ ప్రజల సంపదను నిలువునా దోచుకొని రాజభోగాలు అనుభవిస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో వెలమ దొరల దోపిడీ పాలనపై గలమెత్తిన పోరాటయోధుడు రేవంత్ రెడ్డి ప్రజలకు అండగా నిలబడి, దోపిడి పాలనకు మోక్షం లభించేలా అన్ని వర్గాల వారిలో చైతన్యం రగిల్చి బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడారన్నారు ప్రజల నాయకుడిగా ప్రజా సంక్షేమ వారధిగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి



నుండి రాష్ట్రంలోని ప్రజలకు ఆమోద యోగ్యమైన పరిపాలన కొనసాగు తుందని, రాష్ట్ర సంక్షేమమే లక్ష్యంగా నిరు ే ఎదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను చేపడుతూ.అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణను..అభివృద్ధి పథంలోకి తీసు ె కళ్లేందుకు నిత్యం రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ..సెలవులు లేని ప్రజాభ క్తుడిగా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ఆశీస్సులతో, ఆ పరమేశ్వరుడి కృపతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన ఎంచుకున్న మార్గంలో ప్రజలకు మరింత ఉన్నతమైన సేవలను అందించాలని, ఆయన నిండు నూరేళ్లు కలకాలం కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించి నట్లు వారు తెలిపారు.

## సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

ముదిగొండ, నవంబర్ 8,నీలగిరి వార్త:

ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఉపాధ్యాయులు సర్వీసులో కొనసాగాలన్నా, పదోన్నతి పొందాలన్నా టెట్ ఉత్తీర్ణత తప్పనిసరని నిబంధన సీనియర్ ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు తెలిపారు.శనివారం ముదిగొండ యుటిఎఫ్ భవన్లో వి.రాంబాబు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించే విధంగా విద్యాహక్కు చట్టంలో సవరణ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. గురుకుల పాఠశాలల అశాస్త్రీయ టైం టేబుల్ను రద్దు చేయాలని, గురుకుల, ఎయిడెడ్, మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఖజానా (010) ద్వారా వేతనాలు చెల్లించాలని సూచించారు.తెలుగు, హిందీ, పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నందున సర్వీస్ నియమాలు సవరించి ఎస్జీటీలకు పదోన్నతులు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిప్యూటీ డిఈఓ, డైట్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన ఐదు డీఏలను విడుదల చేయాలని, ఈకుబేర్ బిల్లులను చెల్లించాలని, రెండవ పిఆర్సి నివేదికను అమలు చేయాలని కోరారు. అన్ని ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించి నాణ్యమైన వైద్యాన్ని ఇహెచ్ఎస్ పథకం ద్వారా అందించాలన్నారు.ఈ మహాసభలో టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకుడు శచేంద్రబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్, రాందాస్, సుధాకర్, శైలేంద్ర, జహీర్, కవిత, కిషన్, అనిల్, వేణు, జగదీష్, మధు, గురవయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ ఉద్యోగుల వేదన..

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సేవలపై అభినందన**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులు చిన్నారుల భవిష్యత్తు కోసం, పేద ప్రజల ఆరోగ్యం కోసం, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. వేతనం తక్కువైనా, వాతావరణం కఠినమైనా, సిబ్బంది ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ముందంజలో నిలుస్తూ తమ బాధ్యతను అంకితభావంతో నిర్వర్తి స్తున్నారు. అంగన్వాడీ ఉద్యోగులు కన్నీటి పర్యంతమవుతూ "రేక్కాడితేనే డొక్కాడే చిరు ఉద్యోగులమేము. ఊరే పిసుగ, జీవితాలు మాయని పిసకలపై బ్రహ్మాస్త్రాలు ప్రయోగించ కూడదని కోరుతున్నాం. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడానికి మాకు అప్పగించిన ప్రతిసర్వేను క్రమ శిక్షణతో పూర్తిచేస్తున్నాం. గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణతో పాటు శిశువుల ఆరోగ్యాన్ని కాపాడుతూ, ఎన్నికల డ్యూటీలు, బిఎల్ఓ డ్యూటీలు నిర్వహిస్తున్నాం. విష జ్వరాలు ప్రబలినప్పుడు, కరోనా వంటిభయంకర వ్యాధులువ్యాపించినప్పుడు సొంత ఫోన్లతో, సొంత నెట్‌వర్క్‌తో ఇంటింటి సర్వేలు చేశాం. చాలీచాలని జీతాలతో, భద్రతా హామీ లేకుండా పనిచేస్తున్నాం," అని తమ వేదనను జిల్లా టీఎన్జీవో నాయకులకు తెలియజేశారు. ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ు"అంగన్వాడీ సిబ్బంది కేవలం ఉద్యోగులు కాదు, సమాజ నిర్మాణానికి పునాది వేస్తున్న నిశ్శబ్ద సైనికులు. వారి బాధలు వేతన పరిమితి వరకే కాదు అది సేవకు అంకితమైన వర్గం ఎదుర్కొంటున్న వేదన. అయితే ఈ వేదనను అర్థం చేసుకోగల, హృదయాన్ని తాకే స్పందన ఇవ్వగల నేతృత్వం మన జిల్లాలో ఉంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ బడుగు, బలహీన, నిరుపేద వర్గాల పట్ల ఆమె చూపుతున్న సానుభూతి, పరిపాలనా స్పందన, తల్లి మమకారం కలిగిన హృదయం వర్గాలకు బలంగా నిలుస్తోంది. అనాథ యువతికి తల్లిలా పెళ్లి చేసి, అనాథల కళ్లలో అమ్మలా కనిపించడం ఆమె మానవత్వానికి అద్దం పట్టిన ఉదాహరణ. 'ఆరోగ్య మహిళ' సదస్సుల ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడంలో చూపుతున్న శ్రద్ధ, చదువులో వెనుకబడిన పిల్లలకు స్ఫూర్తి నింపే ప్రోత్సాహం, వికలాంగులు, మాట వినికిడి లోపం ఉన్న పిల్లలకు సహకార హస్తం చాపడం, అంగన్వాడీ సిబ్బంది సమస్యలపైనా ఆమె చూపుతున్న సానుభూతి దృష్టి వారికి భరోసానిస్తోంది అని తెలిపారు



# అంతర్ జిల్లా దొంగల ముఠా పట్టివేత

**- నిందితులు పోలీస్ ల నుండి ఎప్పటికీ తప్పించుకోలేరు..ఎస్పీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రిపైర్ షెడ్ లోని కారును మరియు కామారెడ్డి లోని వివిధ ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడి బంగారు,వెండి ఆభరణాలు, నగదు మరియు ఇళ్ల ముందు పార్క్ చేసిన బైక్ లను అపహరించిన నిందితుల అరెస్టు మరియు రిమాండ్ కు తరలింపు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తేదీ 31 అక్టోబర్ 2025 రోజున చిన్నమల్లారెడ్డి గ్రామ శివారులో పాత ఎన్. హెచ్-7 రోడ్డు పక్క ఉన్న ఆటో ఎలక్ట్రికల్ షాపు (రేకుల షెడ్డు) లో గుర్తు తెలియని వ్యక్తులు రేకులను తొలగించి షెడ్ లోపలకి చొరబడి షెడ్డు నుండి కారు, వెహికిల్ స్కానర్స్, బ్యాటరీలు, %సూజ% ప్యానెల్ మరియు సీసీటీవీ హార్డ్ డిస్క్ లను దొంగిలించినారని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాది ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారభిచడం జరిగింది. ఇట్టి కేసు మరియు ఇటీవలా దేవనపల్లి పోలీసు స్టేషన్ మరియు కామారెడ్డి పట్టణ పిఎస్ ల పరిదిలో జరిగిన కొన్ని దొంగతనాల నేరస్తులను పట్టుకోవడానికి కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి రూరల్ సిఐ రామన్, సిసిఎస్ సిఐ శ్రీనివాస్, దేవునిపల్లి ఎస్ఐ లు రంజిత్ మరియు భువనేశ్వర్, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్ లలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి సీసీటీవీ కెమెరాల ద్వారా మరియు ఇతర సాంకేతిక సమాచారం ఆధారంగా తేది 08.11.2025 నాడు నర్సన్నపల్లి కమాన్ దగ్గర మరలా నేరం చేద్దామని అనుమానస్పదముగా తిరుగుతుండగా నిందితులను చాకచక్యంగా పట్టుకొని విచారించగ వారు మన జిల్లాలోని దేవునిపల్లి, కామారెడ్డి, సదాశివనగర్ మరియు భిక్కనూర్ పిఎస్ పరిధిలో నిందితులు చేసిన 15 దొంగతనాలను ఒప్పుకోవడం జరిగింది. అదేవిధముగా నిజామాబాద్ లోని రెంజల్, నిర్మల్ జిల్లాలోని బాసర పోలీస్ స్టేషన్ ల పరిదిలో నేరాలు చేసిన విషయాలు బయటపడ్డవి కావున వారిని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరు పర్చబడును.




**నిందితుల వివరాలు**

షేక్ రఫీక్ , షేక్ ఖాదర్ ,, షేక్ ఖయ్యూమ్ , బండారి అశోక్ , షేక్ అజ్జు. వీరి వద్దనుండి ఒక కారు, 3 బైక్ లు, 2 స్పానర్ లు, 3 ఇనుప రాడ్ లు, ఒక సుత్తె, స్క్రూ డ్రైవర్ టైప్ వెపన్, డీజిల్ క్యాన్, 1 వాహన డయగ్నస్టిక్ స్కానర్, 4 మొబైల్ ఫోన్లు లను స్వాధీన పరుచుకున్నారు. ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించడంలో కామారెడ్డి రూరల్ సి.ఐ. రామన్, సి.సి.ఎస్ సి.ఐ శ్రీ శ్రీనివాస్, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైలు రంజిత్ మరియు భువనేశ్వర్, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్, ప్రవీన్ ఎస్సై ఐటీ సెల్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సి.సి.ఎస్ సిబ్బంది కిషన్, రాజవీర్ (హెచ్‌సీ), గణపతి, లక్ష్మీ కాంత్, రవి, స్వామి, శ్రీనివాస్, మైసయ్య, శ్రావణ్ కుమార్, రాజేంద్ర కుమార్, అలాగే దేవునిపల్లి పిఎస్ హెచ్‌సీ కృష్ణారెడ్డి, పీసీలు రవికిరణ్, రాము లు చూపిన సమన్వయం, చురుకుదనం మరియు నిబద్ధతను జిల్లా ఎస్పీ అభినందించారు.





# చిన్నఉద్యోగులపై..చిన్నచూపా..

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి డిమాండ్**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్తబీ**

కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయంలో చిన్న స్థాయి ఉద్యోగులకు పని భారం ఎక్కువ అవుతుంది, సమయపాలన లేకుండా భారం పెరుగుతుంది ప్రభుత్వ ఉద్యోగుల ఆవేదన, పెన్షన్ సమస్య, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం, ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, 317 జీవో ప్రభావం వంటి అనేక కీలక అంశాలపై విశదంగా చర్చించబడింది. 1-9-2004 తర్వాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికీ పెన్షన్ అందకపోవడం తీవ్రమైన అన్యాయమని అదే సమయంలో 1-9-2004 తర్వాత ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాత్రం పెన్షన్ పొందుతున్నారంటే ఇది ప్రభుత్వ వ్యవస్థలో ఇద్దరి మధ్య తారతమ్యాలు సూచిస్తుందని ఉద్యోగుల్లో అసహనాన్ని కూడా పెంచుతుందని అభిప్రాయపడ్డారు . పెన్షన్ అనేది బిక్ష కాదు అని అది ప్రభుత్వానికి ప్రజలకు 30%-%35 సంవత్సరాల పాటు సేవ చేసిన ఉద్యోగికి ఇవ్వాల్సిన సాంఘిక భద్రతా హక్కు అని ఆయన పేర్కొన్నారు. భారత సుప్రీం కోర్టు కూడా ఈ అంశంపై స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం దానిని అమలు చేయకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు రిటైర్మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్, ఇన్సూరెన్స్, లీవ్ సాలరీ, మెడికల్ బిల్లులు వంటి చెల్లింపులు నెలల తరబడి వాయిదా పడుతున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ 30 నుండి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగులు ఈరోజు తమ కుమార్తెల పెళ్లిళ్లు చేయలేక, అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనలో ఉన్నారని అన్నారు. ఇది కేవలం ఉద్యోగుల బాధ మాత్రమే కాకుండా ప్రభుత్వ సేవలోకి రావాలనుకునే ప్రతి నిరుద్యోగి కుటుంబ ఆందోళన కూడా అని ఆయన స్పష్టం చేశారు.



# రాజన్న కళ్యాణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ పట్టంభక్తి టీవీ ఎన్టీవి కోటి దీపోత్సవం లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు ఆలయ అర్చకులు కల్యాణోత్సవాన్ని నిర్వహించారు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు తుమ్మల నరేంద్ర చౌదరి రమాదేవి అందజేశారు.



# నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో..

**జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్..**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

క్రీడా సమారోహంలో ఆరు జిల్లాలకు చెందిన నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడా రంగంలో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ, క్రమశిక్షణ, జట్టు భావనను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా విద్యాధికారి మొండయ్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యతో పాటు క్రీడలూ విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం ఏజీఎం అన్నం చైతన్య రావు తో సమన్వయం గా విజయవంతంగా నిర్వహించబడింది. ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఆరు బ్రాంచుల ప్రిన్సిపల్స్, అకడమిక్ డైరెక్టర్స్, టీచర్స్, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



## వైభవంగా సీఎం ఇంట వివాహం: రేవంత్ రెడ్డి సోదరుడి కుమార్తె పెళ్ళికి హాజరైన ఎన్‌యూజే (ఐ) ఉపాధ్యక్షులు రాజేందర్ నాథ్!

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబంలో వివాహ సందడి నెలకొంది. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో శనివారం (నేటి రోజు) రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతి రెడ్డి కుమార్తె రచనా రెడ్డి వివాహం అన్నుమాన్ రెడ్డితో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు కామారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయులు, ఎన్‌యూజే (ఇండియా) జాతీయ ఉపాధ్యక్షులు వి. రాజేందర్ నాథ్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖుల సందడి:ముఖ్యమంత్రి కుటుంబ శుభకార్యం కావడంతో ఈ వివాహానికి రాజకీయ, సినీ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు, ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే మరియు సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వంటి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు మరియు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వేదిక వద్ద సందడి వాతావరణం నెలకొంది.



# బాలునికి ముఖ్యమంత్రి పేరు నామకరణం

**బోనాల అశోక్ శ్వేత దంపతులకు పుట్టిన బాబుకు ముఖ్యమంత్రి పేరు నామకరం.**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామానికి చెందిన బోనాల అశోక్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ వీరు దశాబ్ద కాలం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమాని.. అయితే బోనాల అశోక్ శ్వేతా దంపతులకు ఆగస్టు 9 శనివారం రోజున 2025 సంవత్సరం వీరికి అబ్బాయి పుట్టాడు , బోనాల అశోక్ అబ్బాయి పుట్టినప్పటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నామకరణం చేయాలని చాలా ప్రయత్నం చేశాడు,, అపాయింట్మెంట్ దొరకకపోవడం వలన , నవంబర్ 8 శనివారం రోజున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా బోనాల అశోక్ వారి కుమారునికి బోనాల రేవంత్ పటేల్ అనే నామకరణం చేశారు, తన అభిమాన నాయకుని పేరు పెట్టడం చాలా సంతోషంగా ఉందని బోనాల అశోక్ వారి కుటుంబ సభ్యులు చాలా సంతోషం వ్యక్తం చేశారు





# అదనపు వసూళ్లకు పాల్పడిన కానిస్టేబుల్ సస్పెన్షన్?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్తబీ**

బాధితుల నుంచి అదనపు వసూళ్లకు పాల్పడుతున్న కానిస్టేబుల్?పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు కామారెడ్డి ఎస్పీ రాజేష్? చంద్ర శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ పరిధిలో పేకాట కేసులో 9 మందిని అరెస్ట్ చేసి ఈనెల 6న కోర్టులో హాజరుపరిచారు. కోర్టు వారికి జరిమానా విధించగా కోర్టులో పనిచేస్తున్న కానిస్టేబుల్ బుక్యా శ్రీను జరిమానా కాకుండా అదనంగా వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో శాఖాపరంగా అంతర్గతంగా విచారణ చేపట్టారు. విచారణలో అదనపు డబ్బులు వసూలు చేసినట్టు తేలడంతో కానిస్టేబుల్ శ్రీనును సస్పెండ్ చేస్తూ ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది అనైతిక చర్యలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న పైడి ఎల్లారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా... రహమత్ నగర్ డివిజన్ కేంద్రంలో శనివారం రోజున ప్రచారం లో డా. పైడిఎల్లారెడ్డి ఓటర్లతో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలనను గాలికి వదిలేసి... కుమ్ములాడుకుంటున్నారని...ఈ ఉప ఎన్నికల్లో బిజెపి గెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం... తన వైఫల్యాలని.. చేతగాని తనాన్ని ఒప్పుకొని ప్రభుత్వం తన తప్పులని సరిదిద్దుకొని పరిపాలన పైన దృష్టి పెడుతుందని గత సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని... కాబట్టి ఈ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ బిజెపి గెలుపు చెంపపెట్టు లాంటిదని..ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి గాని బారాసా కు ఓటు వేస్తే ఎంఐఎం కు ఓటేసినట్టేనని గడపగడపకు తిరిగి ఓటర్లను కలిసి బిజెపిని గెలిపించాలన పేర్కొన్నారు. ఆయనతోపాటు స్థానిక బిజెపి నాయకులు రాష్ట్ర బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్లు ఎల్లారెడ్డి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు మరియు పట్టణ అధ్యక్షులు పండ్లరాజు,గుడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి మిఠాయిల పంపిణీ చేశారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి ఆసుపత్రిలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి చిరకాలం ఆరోగ్యంగా ఉండాలని దేవుడిని ప్రార్థించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలకపాత్ర పోషిస్తున్నారని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తూ ఆరు గ్యారంటీల అమలు కోసం సీఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.పదేళ్లుగా దోపిడీకి గురైన తెలంగాణను గాడిలో పెట్టేందుకు రేవంత్ చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు నిండు మనసుతో మద్దతు పలుకుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రాజా గౌడ్, మాజీ కౌన్సిలర్లు లడ్డు,అంజాద్,కన్నయ్య,రవీందర్ గౌడ్, బట్టుమోహన్,తేజపుప్రసాద్,రామ్మోహన్,కాళ్ల గణేష్,ఆనందరావు,లక్కపతిని గంగాధర్, నర్సింలు, వల్పి శెట్టి లక్ష్మీరాజ్యం,అజీజ్,ఖుర్షీద్, అంతంపల్లి సుధాకర్రెడ్డి, అజీజ్,సురేష్,సిరాజుద్దీన్ ,పంపరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.









# నిషేధిత గుడుంబా పట్టివేత కేసు నమోదు చేసిన వేములవాడ రూరల్ ఎస్ఐ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్ మండలంలో పోలీసుల తనిఖీలు క్రియాశీలకంగా కొనసాగుతున్నాయి వట్టెంల వద్ద వాహన తనిఖీల సమయంలో నిషేధిత గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకు న్నారు. నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన పల్లెపు మల్లేశం వద్ద నుంచి పోలీసులు 3 లీటర్ల నిషేధిత గుడుంబాతో పాటు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌ను రూరల్ ఎస్ఐ వెంకట్రాజం పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహిం చారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిషేధిత మద్యం రవాణాపై ఎవరినీ వదిలేది లేదని కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్రాజం హెచ్చరించారు.

# ఎన్టీపీసీ బూడిద చెరువు టెండర్‌పై తలెత్తిన వివాదం

## కుందనపల్లి గ్రామస్థుల ఆగ్రహం”

### న్యాయం చేయాలని డిమాండ్

**నీలగిరి వార్త: పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 8 :**

రామగుండం ఎన్టీపీసీ పరిధిలోని బూడిద చెరువు టెండర్ విషయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తమను అడ్డు కుంటున్నారని ఆరోపిస్తూ, కుందనపల్లి గ్రామస్థులు కొందరు శనివారం రామ గుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆన్‌లైన్ టెండర్ తమకు దక్కినప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు తమ పనులను అడ్డుకుం టున్నారని, దీని వెనుక స్థానిక ఎమ్మెల్యే హస్తం ఉందని వారు ఆరోపించారు. ?కుందనపల్లి గ్రామవాసి అయిన ఆల్లెటి గణేష్ మీడియాతో మాట్లాడుతూ, తమకు చిలక ప్రసాద్, దువ్వాసి పరమేశ్‌తో కలిసి ఇండియా వైడ్‌గా వేసిన ఆన్‌లైన్ టెండర్ ద్వారా ఎన్టీపీసీ సంస్థ నుంచి అనుమతి లభించిందని తెలిపారు. తాము చట్టబద్ధంగా ఆన్‌లైన్ ద్వారా టెండర్‌ను దక్కించుకున్నామని, ఎంసి కన్స్ట్రక్షన్ ఇంజనీరింగ్ సంస్థ ద్వారా మిషన్ పర్మిషన్ కూడా తెచ్చుకున్నామని వివరించారు. అయితే, తాము మిషన్‌ను తీసుకెళ్లే సమయంలో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి అడ్డుకున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే వారు ఈ పనికి పాల్పడుతున్నారని స్పష్టం చేశారు. నలుగురు, ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి తమను అడ్డగించారని, ఎలకాలపల్లి గోదావరి నుంచి కూడా కాంగ్రెస్ కార్యకర్తలను పిలిపించి తమపై దాడికి దిగడానికి ప్రయత్నించారని పేర్కొన్నారు. ఫలితంగా, తమ మిషన్ ముందుకు కదలకుండా పనులు నిలిచిపోయాయని తెలిపారు.?ఈ గొడవపై పోలీసుల వద్దకు వెళ్లగా, మొదట ఎస్ఐ పిలిపించి సీఐ దగ్గరకు వెళ్లి మాట్లాడాలని, లేదంటే ‘లా అండ్ ఆర్డర్ ఇష్యూ’ అవుతుందని చెప్పినట్లు గణేష్ తెలిపారు. తాము సీఐ వద్దకు వెళ్లగా, వారు కూడా “ఏ గొడవలు లేకుండా ఎమ్మెల్యే తో మాట్లాడి, వారి మటప్రకారం పనులు చేయాలి” అని, డైరెక్టుగా పనులు చేయడానికి వీల్లేదని చెప్పినట్లుగా వారు తెలిపారు.?తమది



ఆన్‌లైన్ టెండర్ ఉన్నప్పటికీ తమను అడ్డుకోవడంపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఎమ్మెల్యేనా లేక అందరికీ ఎమ్మెల్యేనా అని ప్రశ్నించారు. తమ టెండర్ నడుస్తుంటే, ఎటువంటి టెండర్ లేని మరొక కాంగ్రెస్ కార్యకర్తలకు సంబంధించిన మిషన్ నడుస్తోందని, దాన్ని ఊరు టెండర్ అని చెబుతున్నారని ఆరోపించారు. నిజంగా అది ఊరి టెండరే అయితే, తమ టెండర్‌ను, వారి టెండర్‌ను రద్దు చేసి, గ్రామ పంచాయతీలో ఇద్దరి టెండర్లను కలిపి పెట్టి, గ్రామంలో ఇంటింటికి ఒక ఓటు తీసి, ఆ గ్రామస్థులతోనే ఎవరికి ఇవ్వాలో నిర్ణయించాలని డిమాండ్ చేశారు.తమ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, లేదంటే డీఎస్పీ కి కూడా ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యే చేస్తున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరించారు.?కుందనపల్లి గ్రామస్థులు తమ సమస్యపై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనను కొనసాగించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కుందనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యా ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

### దుర్గం మారుతి నేతకాని ఆరోపణ

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి యావత్... తెలంగాణ ప్రజలు రాష్ట్రం కోసంప్రతి కుటుంబం లో తల్లిదండ్రులు ప్రముఖ పాత్ర పోషించారు. సకల జనుల సమ్మె అంటే ప్రతి కుటుంబంలోని ప్రతి వ్యక్తి ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్ర సాధన జరగాలని నిరసన తెలిపిన కుటుంబాలు మనవి. సకలజనుల సమ్మె గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు లోకి ఎక్కిన అంశాలను మనం నెమరు వేసుకోవాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాల కాలం పూర్తవుతున్న సందర్భంగా ఇంకా కూడా తెలంగాణ రాష్ట్రంలో తమ పిల్లలను ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మరియు గ్రాడ్యుయేషన్ చదువు, డిగ్రీ వృత్తి విద్య చదువుతున్న తల్లిద ండ్రుల బాధలు వర్ణనాతీతం. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలల్లో అలాగే ప్రైవేట్ యజమా నియా ఆధీనంలో గల విద్య సంస్థల్లో చదువుతున్న విషయం తమరికి తెలిసింది. ఇంటర్మీడియట్ కాలేజెస్ అలాగే యూనివర్సిటీ క్రింద పనిచేసేటువంటి టెక్నికల్ డిగ్రీ కాలేజీలు యాజమాన్యాలు విద్యార్థుల చదువు కొరకు ఫీజులు నిర్ణయించుకునే అధికారం ప్రభుత్వం ఏమైనా కల్పించిందా. ప్రజలకు తెలియ పరచాలి.తెలంగాణ రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఆక్ట్ 1982, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆక్ట్ 1971, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ యాక్ట్ 1988, తెలంగాణ ప్రైవేట్ యూనివర్సిటీస్ ఆక్ట్ 2018 మరియు భారత ప్రభుత్వము చేత చేసిన చట్టం కంపల్సరీ ఫ్రీ అండ్ ఎడ్యుకేషన్ యాక్ట్ 2009 ఇలా ఈ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో ఇన్ని చట్టాలు అమల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని తల్లిదండ్రులు అందరికీ ఈ చట్టాల పట్ల అవగాహన ఉండకపోవచ్చు. ఇన్ని చట్టాలు అమలులో ఉన్న కేవలం రాష్ట్ర ప్రభుత్వము చెల్లించవలసిన ఫీజు రియంబర్స్మెంట్ కొరకు టెక్నికల్ యూనివర్సిటీస్ పరిధిలో పనిచేసే వృత్తి విద్య డిగ్రీ కాలేజీలో యాజమాన్యాలు విద్యార్థులకు మరియు సాధారణ డిగ్రీ అమలుపరుస్తున్న యూని వర్సిటీల విద్యార్థులకు ఈ వారం రోజుల పాటు ప్రైవేట్ యజమాన్యాలు విద్యను దూరం చేయడం ఎంతవరకు కరెక్ట్ ప్రభుత్వము యజమాన్యాలు ఆలో చిం చాలి. ఫీజు ఫీజు అడగడం గానీ అలాగే ఎగ్జామ్నేషన్ ఫీజు అడగకుండా ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణలోని తల్లిదం డ్రుల అందరి తరపున విజ్ఞప్తి చేస్తున్నాను. ట్యూషన్ ఫీజ్ అయిన మరియు ఎగ్జామినేషన్ ఫీజ్ అయిన తల్లిదండ్రుల తోటే మాట్లాడే విధంగా చూడాలని కోరు తున్నాము.వసతులు కల్పించబడ్డాయాలే 2009లో చేసిన విద్యాహక్కు చట్టమును మన తెలంగాణ రాష్ట్రంలో అన్ని స్థాయిల్లో జీరో నుండి డిగ్రీ వరకు ఉన్నత విద్య



కోర్సులు చదివే విద్యార్థుల వరకు విద్య హక్కు చట్టం 2009 అమలు జరుగు తుందా ఎస్సీ ఎస్టీ బీసీలకు చట్టము ప్రకారం కేటాయిస్తున్నారా ఆరోపించారు

# బీసీ రాష్ట్ర జేఏసి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను విజయవంతంకై ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సంఘాలకు విజ్ఞప్తి

### రెండు రిజర్వేషన్ల బిల్లులు రాజ్యాంగ బద్ధంగా షెడ్యూల్ 9లో చేర్చి చట్టబద్ధంగా రిజర్వేషన్లు పోరాటం బీసీ జేఏసీ భవిష్యత్ ఏ ప్రభుత్వాలకు వ్యతిరేకం కాదు బీసీల న్యాయపర హక్కుల సాధనకే ఈ పోరాటాలు బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీసీ హక్కుల సాధనకు రాష్ట్ర జేఏసీ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను విజయ వంతం చేయాలని శుక్రవారం వేములవాడ రెండవ బై-పాస్ రోడ్డులోని బీసీ సాధికా రిత సంఘం కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో, బీసీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. బీసీల న్యాయపరమైన హక్కులు స్థానిక ఎన్నికల్లో విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో ప్రమోషన్లలో మంత్రి వర్గంలో ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో,రాష్ట్ర,కేంద్ర బడ్జెట్లో బీసీ జనాభా ధామాషాన వాటా - కోటా,బీసీ ఉద్యమ కార్యక్రమాల్లో బీసీ సోదర,సోదరీమణులంధరు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బీసీ ఉద్యమ పోరాటాలను చేపట్టాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ రూపొందించిన భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రణాళికల వివరాలను తేదీలను సమావేశంలో పొలాస నరేందర్ వివరించారు13 న బీసీ ధర్మపోరాట దీక్షలు,16 న రన్ ఫర్ సోషల్ జస్టిస్,18 న ఎంపీలతో బీసీల ములాఖాత్ 23 న అఖిలపక్ష పార్టీల సమావేశం డిసెంబర్ మొదటి వారంలో చలో ఢిల్లీ, డిసెంబర్ మూడవ వారం నుంచి బీసీల బస్సు యాత్ర, జనవరి 4 వ



వారంలో “వేల వృత్తులు - కోట్ల గొంతులు” అనే నినాదంతో హైదరాబాద్లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రాష్ట్ర జేఏసీ నిర్ణయించడం జరిగిందని నరేందర్ అన్నారు ఇట్టి బీసీ సాధన ఉద్యమాలకు రాజకీయాలకు అతీతంగా,అన్ని వర్గాల వారు,అన్ని కుల,మతాల వారు,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలుస్ మద్దతు తెలుపాలని బీసీ జేఏసీ నేతలందరి పక్షాన నరేందర్ విజ్ఞప్తి చేశారు సమావేశంలో జిల్లా బీసీ నేతలు ఇప్పపూల అజయ్,మారం కుమార్ ఇల్లందుల వెంకటేష్ పిన్నింటి హన్మాండ్లు, కడార్ల రాములు, ఉయ్యాల భూమయ్య, సిహెచ్.రామస్వామి గౌడ్ ఎండ్రాల నాగరాజు బుర్ర దశ గౌడ్ రాపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలోవడ్ల కొనుగోలు కేంద్రం సందర్శన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అనుపురం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ నాయ కులు కార్యకర్తలు అందరితో కలిసిసం దర్శించడంజరిగిందిరైతులు రాజును చేస్తా అన్న ఈ ప్రభుత్వం దాదాపు నెల రోజు లుగా వడ్ల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా లలో ఎంతో ఇబ్బంది పడుతున్నటువంటి రైతులను ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా జూబ్లీహిల్స్ ఎన్నికల పైన దృష్టి పెట్టి అకాల వర్షాల కారణంగా ఇబ్బంది పడు తున్న రైతులను పట్టించుకోకుండా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంవహిస్తూఉన్నది అని అన్నారుఈ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాము నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి అని నష్ట పరిహారం చెల్లించాలిఅని వెంటనే వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదిక నా కొనుగోలు చేయాలి, ఎలాంటి ఆంక్షలు లేకుండా డబ్బులు చెల్లించాలి లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం అని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ జింక అనిల్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోనె భాస్కర్ మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్ గుండెకార్ల లక్ష్మణ్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సంతోష్ యాదవ్ యువ మోర్చా అధ్యక్షుడు నాం



పల్లి అరవింద్, ఉపాధ్యక్షులు ఎరుగోక్కుల రమేష్, తిప్పవేణి రాజు, కార్యదర్శి సంజీవ రెడ్డి, అధికార ప్రతినిధి విశ్వనాథం శ్రీధర్ నాయకులు చల్ల నర్సయ్య, చింతకుంట నరసయ్య,ఎర్రం రమేష్, ఎర్రం లక్ష్మినర్సు, పేరంగాని మల్లేశం, మర్రిపెద్ది వికాస్ కంసాని రాము బొల్లు తిరుపతి, దామోదర్ రెడ్డి, ఊరడి రవి బొల్లుచిన్న తిరుపతి యాదవ్ పడిగేలా మధు మరియు రైతులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే వంట బంద్

-జిల్లా మహాసభలో నూతన కమిటీ ఎన్నిక - సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్తబీ**

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు 16 వరకు చెల్లించకపోతే 17 నుండి వంట బంద్ చేయాలని,మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా మహాసభ పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం శనివారం వంట కార్మికులుగ కొనసాగుతున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే అయినా మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ముదాం అరుణ్ రాజనర్సు మోహన్ దశరథ్ కృష్ణ మరియు వంట కార్మికులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నికలు జరుపగా అధ్యక్షులుగా సరస్వతి, కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా వాణి, ఉపాధ్యక్షులుగా దుర్గయ్య రాజమణి ప్రమీల సహాయ కార్యదర్శులుగా పరశురాములు సత్తయ్య లావణ్య రజిత ప్రచార కార్యదర్శిగా ఆంజనేయులు మొత్తం 23 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.



# కాంగ్రెస్ 'హామీలన్నీ' ఏమయ్యాయి? జూబ్లీహిల్స్‌లో ఓటర్లను అప్రమత్తం చేసిన డా. ఎల్లారెడ్డి!

**నీలగిరి వార్త - ఎల్లారెడ్డి ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి డా. పైడి ఎల్లారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రహమత్‌నగర్ డివిజన్ కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తూ, ఓటర్లతో ఆయన మాట్లాడారు. డా. ఎల్లారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలనను గాలికి వదిలేసి, అంతర్గత కుమ్ములాటలతో కాలం గడుపుతున్నారని ఆరోపించారు. "గత సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు" అని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ గెలుపు – ప్రభుత్వానికి దిద్దుబాటుఈ ఉప ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే, రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను, చేతగానితనాన్ని తప్పక ఒప్పుకోవాల్సి వస్తుందని డా. ఎల్లారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ విజయం ప్రభుత్వాన్ని తమ తప్పులను సరిదిద్దుకొని, పాలనపై దృష్టి పెట్టేలా చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "జూబ్లీహిల్స్‌లో బీజేపీ గెలుపు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది," అని ఆయన కీలక వ్యాఖ్య చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఎంఐఎంకే ఓటు వేసినట్టే పైడి ఎల్లారెడ్డి తెలియజేశాడు.



# కామారెడ్డి లో ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు వేడుకలు..

- కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం కామారెడ్డి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. .ఈ జన్మదిన వేడుకలలో టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చుతూ ,ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తున్న మీరు.. ప్రజాసేవలో నిండు నూరేళ్ల ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజల ఆశీర్వాదాలతో గడపాలని ఆకాంక్షీచారు.. ఈ కార్యక్రమంలో,పంపరి శ్రీనివాస్, నిమ్మ విజయ్ రెడ్డి,జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా మమత,సలీం, శంకర్ రావు, ఊర్దొండ రవి,గడ్డమీది మహేష్,మామిళ్ళ రమేష్, తాటి ప్రసాద్,కిరణ్, కోటేశ్వర్,రంగా రమేష్, రాములు, మెహర్ బాబా,యూత్ సభ్యులు,నర్సుల మహేష్, మున్ను, గౌస్, శశి,హైమద్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మిడ్ మానేరు డ్యాం రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించండి

పర్యటకులలకు ఇబ్బంది లేకుండా చూడండి

మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మిడ్ మానేరు డ్యాం ఇక్కడ కొదురుపాక నుంచి డ్యామ్ మీదుగా వెళ్లే రోడ్డు ఏదైతే ఉందో రోడ్డు కిరువైపులా పిచ్చి చెట్లు ఉండడం వల్ల ఇటు పర్యటకులకు, ఈ దారిన వెళ్లే గ్రామాల ప్రజలకు కూడా ఇబ్బందిగా మారింది. మిడ్ మానేరు సంబంధించిన ప్రత్యేక అధికారులు కానీ, జిల్లా స్థాయి కలెక్టర్ యంత్రాంగం అధికారులు కానీ ఈ రోడ్డు వెంబడి ఉన్న చెట్లను తొలగించి పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా చూడాలని మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రభుత్వ శాఖ అధికారులకు పత్రికా ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరుగుతుంది



# రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాలతో, జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి అనుమతితో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ మార్కెట్ రోడ్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆరోగ్యంగా, సుదీర్ఘంగా ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తూ మహిళా కాంగ్రెస్ నాయకులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనం:

నాగిరెడ్డిపేట మండలంలో కేక్ కట్ చేసి సంబరాలుబీ పేదలకు పండ్లు పంపిణీ.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి (గోపాల్ పేట్)**

రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి చేపట్టిన రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని మండల నాయకులు తెలియజేశారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని దేవుడిని వేడుకున్నారు. భవిష్యత్తు తరానికి అలాగే కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి వెన్నెముక అని కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి రోగులకు (పేషంట్‌లకు) బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు. ఈ

**కార్యక్రమంలో పాల్గొన్నవారు:**

నాగిరెడ్డిపేట మండల ఉపాధ్యక్షుడు (వైస్ ప్రెసిడెంట్) లక్ష్మణ్ ఠాగూర్, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఇమామ్ సాబ్, ఏఎంసీ (వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ) సంచాలకులు (డైరెక్టర్) రవీందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జీవరత్నం, ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన (యూత్) కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్, మండల నాయకులు ప్రభాకర్, కిష్టయ్య, షాహిద్ పాషా, నారాయణరెడ్డి, దేవయ్య, పర్వతరావు, దుర్గయ్య, లింగం, గణేష్, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.



# మైసమ్మ ఆలయాలను కూల్చివేస్తారా?

రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను ఎందుకు వదిలేశారు?

హిందూ ఆలయాలంటే అంత చులకనా?....ఎంత ధైర్యం?

48 గంటల లోకూల్చివేసిన మైసమ్మ ఆలయాలనుకట్టించాలి

రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయిస్తా...

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లి అధికారులకు హెచ్చరిక

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



గోదావరిఖనిలో 46 దారి మైసమ్మ ఆలయాలను అధికారులు కూల్చివేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో ఆలయాలను కూల్చివేసిన అధికారులు మసీదులను ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. కొద్దిసేపటి క్రితం హైదరాబాద్ నుండి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీలకు ఫోన్ చేసిన బండి సంజయ్ ఆలయాలను కూల్చివేయడంపై మండిపడ్డారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని విస్తరణలో భాగంగా కూల్చివేశామంటూ అధికారులు చెప్పడంతో "రోడ్డుకు అడ్డంగా మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటిని ఎందుకు కూల్చివేయలేదు"అని ప్రశ్నించారు. దీనిపై అధికారులు నీళ్లు నమలడంతో "ఏం తమాషా చేస్తున్నారా? ఎవరి మెప్పు కోసం మూకుమ్మడిగా మైసమ్మ ఆలయాలను కూల్చివేశారు? ఆటోడ్రైవర్ల అడ్డాల దగ్గర ప్రతిరోజు మైసమ్మ ఆలయం వద్ద మొక్కుకుంటారు. భక్తులు నిత్యం దర్శించుకుంటారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో ఇష్టమొచ్చినట్లు కూల్చివేస్తారా? భక్తుల మనోభావాలు పట్టవా? పోనీ అదే రోడ్డుకు అడ్డంగా అక్కడ మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటినెందుకు కూల్చివేయలేదు? హిందువులంటే అంత చులకనా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 48 గంటలు టైమిస్తున్నా. కూల్చివేసిన దారి మైసమ్మ ఆలయాలన్నింటినీ ఆలోపు పునరుద్ధరించాలి. లేకపోతే దారికి అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చి?

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

- నిజాంసాగర్ చౌరస్తా దగ్గర ఘటన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా సమీపంలో గల కాలభైరవ కిరాణా సూపర్ మార్కెట్ ముందు ఈ రోజు ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. మృతుడి వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్యగా అంచనా. పోలీసుల వివరాల ప్రకారం, ఆ వ్యక్తి కుడిచేతిపై "" అని ఇంగ్లీష్‌లో పచ్చబొట్టు గలదు. ఆయన నలుపు, తెలుపు, నీలం రంగుల డబ్బాలు ఉన్న రెడీమేడ్ చొక్కా, నీలం రంగు రెడీమేడ్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్కు వెంటనే సమాచారం ఇవ్వవలసిందిగా పోలీసులు విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 8712686145,8712666242.





# ఆకెనపల్లిలో భూలక్ష్మి ఎమహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన

**నీలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 8 :**

అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామంలో భూలక్ష్మిమహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ గాదె స్రవంతిసుధాకర్ దంపతులు తమ తల్లిదండ్రులు గాదె గౌరమ్మ, కీ.శే. మల్లయ్య ఆశీస్సులతో ఈ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నవంబర్ 8న ప్రారంభమైన ఈ వేడుక నవంబర్ 10న సోమవారం రోజున నవగ్రహాల పూజ, చండీయాగం అనంతరం ముగియనుంది. భూలక్ష్మిమహాలక్ష్మి దేవతల విగ్రహాలను గ్రామస్తులు భక్తిపూర్వకంగా పూజించి క్షేమం, శ్రేయస్సు కలగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గాదె స్రవంతి%-%సుధాకర్ దంపతులు మాట్లాడుతూ, "గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలనే సంకల్పంతో ఈ ప్రతిష్టాపన చేపట్టాం" అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వేద పండితులు, పూజారులు, మహిళా మఠాధిపతులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# అంగరంగ వైభవం గా గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయ ప్రారంభోత్సవం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి మండలం రావూరుపాడు గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయ ప్రారంభోత్సవం, ముత్యలమ్మ తల్లి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవం గా జరిగాయి. గ్రామం లో కొలిశెట్టి, చీకట్ల కుటుంబాలు ముఖ్యులుగా గ్రామ దేవత ఆలయ పునర్నిర్మాణం, దేవతమూర్తి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు భక్తులు సహకారం తో చేపట్టారు. సుమారు 50 లక్షల వ్యయం తో ఆలయ నిర్మాణం చేపట్టారు. ముక్తేశ్వరం కు చెందిన ద్విసహస్రాధిక ప్రతిష్టాచార్య అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితులు అద్వర్యం లో ఘనంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. పలు గ్రామ ల నుండి భక్తులు, గ్రామస్థులు, బంధువులు హాజరవ్వటమ్ తో గ్రామం కళ కళ లాడింది. భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమం జరిగింది. మండల టీడీపీ నాయకులు సిద్ధ దుర్గారావు ఆహ్వానం మేరకు టీడీపీ నాయకులు, మలకపల్లి సొసైటీ అధ్యక్షులు, ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి దంపతులు ఆలయానికి విచ్చేసారు. వారికి ప్రత్యేక పూజలు చేపించి వైస్ ఏ.ఎం.సి రేకపల్లి మంగామణి ముత్యాలరావు దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా 141 వ అమర వీరుల దినోత్సవం...

ఎమ్మిగనూరు నవంబర్ 8 నీలగిరి వార్త

ఎమ్మిగనూరు పట్టణంలోని సీపీఐ ఏంఎల్ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ చేసి కామ్రేడ్ రామన్న గౌడ్, కామ్రేడ్ హనుమంతన్నల స్థూపాల దగ్గర ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.ప్రసాద్, ఐఎఫ్ టియూ రాష్ట్ర కార్యదర్శి కె.నరసన్న, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల. నరసన్న, ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్య దర్శి బి. ఏసేబు, ఐఎఫ్ టియూ జిల్లా కార్యదర్శి కెఎండి. అనిఫ్, ఏపీ రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి జయన్న, గోనగండ్ల మండల కార్యదర్శి ఎస్. సంసోన్, దైవందిన్నే శివగౌడ్, రాజు, ఏనుగుబాల రాజు, మురవాణి స్వామిదాస్, దొడ్డిమెకల ఈరన్న, కులమాల పెద్దయ్య, ఎం. ఉసేనీ, మహేంద్ర, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి రవి లు పూల మాలలు వేసి ఘనంగా కామ్రేడ్ అమరవీరుల దినోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి, బూక్తి కోసం, ప్రజా శ్రేయస్సు కోసం అలుపెరుగని ఎన్నో పోరాటాలు చేసి ప్రాణాలను పోగొట్టుకోవడం జరిగింది. అలాంటి అమరవీరులను గుర్తు చేసుకుంటూ అమరవీరుల స్తూపాల దగ్గర అమర వీరుల జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందని, రేపటి తరాలకు మున్ముందు ఆలోచన చేసి పోరాటాలు చేయడం జరిగిందని అలాంటి గొప్ప మహానుభావులను గుర్తు చేసుకొని ప్రతి ఒక్కరు పోరాటాలు చేయాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరు కలసి వచ్చి ఉద్యమాలు చేయడం ద్వారా రేపటి మన



తరానికి భవిష్యత్తును, అభివృద్ధిను కల్పించిన వారు అవుతామని వారు తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ ఉద్యమానికి ఊపిరి అయ్యి పోరాటాలు చేయాలని, పోరాటాలతోనే అభివృద్ధిని సాధించగలమని వారు తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్ ఎల్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరంపై పోలీసులు దాడి

## కోళ్లు, నగదు స్వాధీనం

## ఐదుగురు అరెస్ట్.

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ శివారులో శనివారం కోడి పందాలు స్థావరాల పై ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యం లో దాడులు నిర్వహించారు.కోడి పందాలు జరుగుతున్నాయన్న సమాచారం తో కొవ్వూరు రూరల్ సి.ఐ విజయబాబు ఆదేశాల మేరకు తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ సిబ్బంది తో జరిపిన దాడుల్లో 10 వేల 600 రూపాయలు స్వాధీనం చేసుకోగా కోడి పందాలు ఆడుతున్న 5 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కోడి, కోళ్ల కత్తులు స్వాధీనం చేసుకున్నారు. వారిని తాళ్లపూడి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు. ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్య తీసుకుంటామని ఎస్సై తెలిపారు.



# విద్యార్థులను పరామర్శించిన తలారి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం లో ఇటీవల మోటార్ బైక్ ఢీ కొట్టిన ప్రమాద కర సంఘటన లో విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డ విద్యార్థినులను కొవ్వూరు నియోజవర్గ వైసిపి ఇంచార్జ్ మాజీ.ఎమ్మెల్యే తలారి వెంకట్రావు వైసిపి నాయకులతో కలిసి శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు తదితరులు ఆర్థిక సాయం అందించారు. విద్యార్థినిలు తాళ్లపూడి సాయి స్ఫూర్తి హాస్పిటల్ ల్లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. వైస్సార్సీపీ కోర్డినేటర్ తలారి వెంకట్రావు, వైస్సార్సీపీ నాయకులు బాధితులను పరామర్శించారు. ధైర్యం చెప్పారు ఈ సందర్బంగా శ్రీలక్ష్మి, పోసమ్మ లకు వైద్య ఖర్చులకు రూ 10 వేలు అందజేశారు. ఇంచార్జ్ తలారి వెంకట్రావు మాట్లాడుతూ పోలీసులు ఉదయం, సాయంత్రం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మైనర్లు బైక్ నడపడడం తో ప్రమాదాలు జరుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, నాయకులు కొమ్మిరెడ్డి పరశురామారావు, తోట రామకృష్ణ, గూడా విజయరాజు, యాళ్ల బాబురావు, గండి రాంబాబు, బండ్రెడ్డి వెంకటేశ్వరవు తదితరులు పాల్గొన్నారు.



# దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ సేవలకు అవార్డు ప్రదానం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి




కొవ్వూరు సామాజిక సేవా రంగంలో అసాధారణ కృషి చేసి, నిరుపేదలఅభ్యుదయాని అంకితమైన సేవలు అందిస్తున్న "దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ "వ్యవస్థాపకులు ప్రత్తిపాటి నాగరాజు నీవిశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజషన్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవము సందర్భంగా అవార్డు తో సత్కరించడం జరిగింది. ఈ అవార్డు కార్యక్రమం శనివారం విశాఖపట్నంలోనపౌరగ్రంధాలయం(పబ్లిక్ లైబ్రరీ) నందు అందజేశారు మానవతా విలువలతో కూడిన సేవా కార్యక్రమాలు,దివ్యాంగులకు కుత్రిమ అవయవాలు, పేదలకు అన్న దానకార్యలువిపత్తు సమయాల్లో అందించే సహాయం,పేదల విద్య, ఆరోగ్య పరిరక్షణలో నిరంతర కృషిప్రత్తిపాటి నాగరాజు సేవా పంథాకు గుర్తింపుగాఈ అవార్డు ప్రదానం చేయడం జరిగింది.ప్రత్తిపాటి నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఈ పురస్కారం నా వ్యక్తిగత గౌరవం కాదు,దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రతి సభ్యుని సేవా స్ఫూర్తికి లభించిన గుర్తింపు ఇది.సమాజ సేవా యజ్ఞం ఇంకా విస్తరించాలని సంకల్పిస్తున్నాను" అని తెలిపారు. దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేస్తున్నాము దివ్యాంగులు తమ సంస్థ ను సంప్రదించినట్లయితే వారికి ఉచితముగా కృత్రిమ అవయవాలు అందిస్తామని తెలియజేసారు. ట్రస్ట్ సభ్యులు సంప్రదించడానికి ఫోన్ నెంబర్ 9391089381

# అమరవీరుల దినోత్సవం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలో అమర వీరుల దినోత్సవం సందర్భంగా శనివారం నివాళి అర్పించారు. ప్రజల ప్రజాస్వామిక హక్కులు కోసం, సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతూ అమరులైన అమరుల ఆశయాల సాధన కోసం పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకురాలు ఈమని మల్లిక పిలుపు ఇచ్చారు. సమాజం లో కుల,మత వివక్షతల కు వ్యతిరేకంగా, అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని అన్నారు.నూతన ప్రజాస్వామిక సమాజం నిర్మాణం లో కార్మిక, కర్షక, విద్యార్థి, యువత, మహిళ లు,ఉద్యోగ మేధావి వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.నాయకులు పార్వతి,కుమారి, ఐఎఫ్టియు నాయకులు భగవాన్,రాజు తదితరులు పాల్గొన్నారు.




# గాయపడిన విద్యార్థులను పరామర్శించిన

## - ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి తాళ్లపూడి గ్రామం లో సాయిస్ఫూర్తి హాస్పిటల్ గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు రెండు రోజుల క్రితంవేగేశ్వరాపురంలో హై స్కూల్ వద్ద జరిగిన బైక్ యాక్సిడెంట్లో గాయపడి తాళ్లపూడిలో సాయిస్ఫూర్తి హాస్పిటల్లో వైద్యం పొందుతున్న బల్లిపాడు గ్రామానికి చెందిన బాలికలను శనివారం కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పరామర్శించారు శాసనసభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఎటువంటి భయం లేదని ధైర్యం చెప్పి మీకు అండగా ఉంటామని చెప్పారు వైద్య ఖర్చుల గురించి ఆసుపత్రి సీఈవో గూడ విజయ రాజుని అడిగి తెలుసుకున్నారు అనంతరం విలేకరులతో శాసనసభ్యులు మాట్లాడుతూ ఇప్పటినుండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు అక్కడ జరగకుండా పోలీస్ వారితో నిఘా ఏర్పాటు చేస్తామని ఇక ముందు ఇటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, ఉదయం సాయంత్రం స్కూల్ సమయంలో పోలీసు భద్రత ఏర్పాటు చేస్తామని ప్రమాదానికి కారకులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ సురపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్ కైగాల శ్రీనివాస్ అనపర్తి ప్రసాద్ సిద్దా దుర్గాప్రసాద్ ఇందుగుల రామకృష్ణ కూటమి నాయకుడు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేలు సరిగ్గా పనిచేయడం లేదు

## 48 మంది ఎమ్మెల్యేలలో నిర్లక్ష్యంప్రభుత్వ కార్యక్రమాల పట్ల తీవ్ర అశ్రద్ధవికపోవడంతో నోటీసులు జారీ చేస్తాంపెన్షన్ల పంపిణీకీ దూరం ఉంటున్నారుపనితీరు మారకపోతే పక్కనపెట్టేస్తాంఎమ్మెల్యేలపై సీఎం చంద్రబాబు సీరియస్

అమరావతి, నీలగిరి వార్తా ప్రతినిధి

టీడీపీ ఎమ్మెల్యేల్లో 48 మంది పూర్తిగా దారి తప్పారని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నిసార్లు చెప్పిన వికపోవడంతో నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ప్రవర్తనలో లోపాలు ఉన్న 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన సీఎం, పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజల సమస్యలను పరిష్కారానికి ఎమ్మెల్యేలు ఎంత మంది అందుబాటులో ఉంటున్నారో తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాల పరిమితి తీరిపోయే వరకూ పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మెల్యేలు పాల్గొనకపోవడం సీఎం దృష్టికి వచ్చింది. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి ఆదేశాలు జారీ చేస్తూ, ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని సూచించారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడాలని సూచించారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్సురెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలి. పనిచేసిన వారందర్నీ కలుపుకుని వెళ్లాలన్నారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయాల్లో జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. పాల్గొనకపోతే పార్టీ కేంద్ర కార్యాలయం వివరణ తీసుకోవాలి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు గతంలో కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేదలకు ఎన్నోకష్టాల్లో ఉంటే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటారు.

# ప్రాణాలు కాపాడాల్సిన నర్స్

## నర్స్ పాపానికి పదిమంది పేషెంట్లు ఔట్

బెర్లిన్, నీలగిరి వార్తా ప్రతినిధి

రోగులకు సేవ చేసి వారి ప్రాణాలు కాపాడాల్సిన ఓ నర్స్ దారుణానికి ఒడిగట్టింది. ఏకంగా 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపడానికి ప్రయత్నించింది. చివరకు పాపం పండి జైలు పాలైంది. తాజాగా, నర్సు కేసుపై విచారణ జరిపిన కోర్టు ఆమెను దోషిగా తేల్చింది. జీవిత ఖైదు విధించింది. ఈ సంఘటన జర్మనీలో చోటుచేసుకుంది. ఆ పూర్తి వివరాల్లోకి వెళితే.. జర్మనీలోని ఆచెన్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ స్థానికంగా ఉండే ఆస్పత్రిలో నర్సుగా పని చేసేది.ఆమెకు తరచుగా నైట్ డ్యూటీలు పడుతూ ఉండేవి. ఆస్పత్రిలో పేషెంట్లు ఎక్కువగా ఉండటంతో పని చేయటం ఆమెకు ఇబ్బందిగా అనిపించింది. దీంతో ఓ దారుణమైన నిర్ణయం తీసుకుంది. వృద్ధ పేషెంట్లకు ఇంజెక్షన్లు ఇచ్చి చంపేసింది. 2023 డిసెంబర్ నుంచి మే 2024 మధ్య కాలంలో 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపటానికి ప్రయత్నించి విఫలమైంది. ఆమె నైట్ డ్యూటీలో ఉన్నప్పుడే ఎక్కువ మంది చనిపోతుండటంతో ఆస్పత్రి ఉన్నతాధికారులకు అనుమానం వచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. ఆమెను అరెస్ట్ చేశారు. అప్పటినుంచి కోర్టు ప్రొసీడింగ్స్ జరుగుతున్నాయి. బుధవారం ఆచెన్ కోర్టు ఈ కేసుపై విచారణ జరిపి తుది తీర్పు వెలువరించింది.

# అమ్మాయిలపై కనక వర్షం..

తొలిసారి వన్డే ప్రపంచకప్ గెలుచుకొని సరికొత్త చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెటర్లపై కనక వర్షం కురుస్తోంది. దేశ రాజధానిలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన తర్వాత స్వస్థలాలకు చేరుకున్న ప్లేయర్లకు ఘన స్వాగతం లభించింది. ఆటగాళ్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నగదు ప్రోత్సాహకాల అందజేత కొనసాగుతోంది.ఇప్పటికే భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) రూ. 51 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్‌ను ప్రకటించింది. ఈ నజరానాకు అదనంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, క్రికెట్ అసోసియేషన్స్ భారీ క్యాష్ ప్రైజ్‌తో సత్కరిస్తున్నాయి. భారత మహిళా క్రికెట్ టీమ్‌లో మరే ప్లేయర్‌కు దక్కని జాక్ పాట్ లెఫ్టార్మ్ స్పిన్నర్, తెలుగు తేజం శ్రీచరణికి దక్కింది. శ్రీచరణికి గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, ఏసీఏ ప్రెసిడెంట్, ప్రతినిధులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. తన నివాసంలో కలిసిన శ్రీ చరణికి ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు వరాల జల్లు కురిపించారు.ఆటగాళ్ల సంతకాలతో కూడిన ప్రపంచకప్ ఫైనల్ జెర్సీని చంద్రబాబుకు శ్రీచరణికి అందజేసింది. ఆమె ఆటకు ఫిదా అయిన చంద్రబాబు.. రూ. 2.5 కోట్ల క్యాష్ ప్రైజ్‌తో పాటు కడపలో 1,000 చదరపు గజాల నివాస స్థలం, గ్రూప్-1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. భారత మహిళల జట్టులో ఏ ప్లేయర్‌కు కూడా ఈ స్థాయిలో రివార్డ్ లభించలేదు. తమ రాష్ట్రానికి చెందిన స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, రాధా యాదవ్‌లకు రూ. 2.25 కోట్ల చొప్పున నగదు బహుమతిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు. ఆయన స్వయంగా ప్లేయర్లను సత్కరించారు. తమ రాష్ట్రానికే చెందిన హెడ్ కోచ్ అమోల్ ముజుందార్‌కు రూ. 22.5 లక్షలు, బౌలింగ్ కోచ్ ఆవిష్కార్ సాల్వి, మాజీ దిగ్గజం దయానా ఎడుల్జీ, అనలిస్ట్ అనిరుద్ద దేశ్ పాండే, అపర్ణ గంభీర్, మిహిర్ ఉపాధ్యాయ్, పూర్వ కాటే, మమత షిరురుల్లాలకు ఒక్కొక్కరికి రూ. 11 లక్షల చొప్పున బహుకరించారు.క్రాంతి గౌడ్‌కు మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. ఆమె తండ్రిపై ఉన్న పాత సస్పెన్షన్‌ను ఎత్తివేస్తామని హామీ ఇచ్చింది. కాంత్రి గౌడ్‌కు ప్రభుత్వంతో పాటు మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన దీప్తికి ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి యాభై లక్షలు నజరానా ప్రకటించింది.క్రాంతి గౌడ్‌కు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించగా.. స్నేహ్ రాణాకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం రూ.50 లక్షల నగదు బహుమతి ఇస్తామని తెలిపింది.కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, అమన్‌జోత్ కౌర్‌లకు పంజాబ్ క్రికెట్ అసోసియేషన్(పీసీఏ) రూ. 11 లక్షల నజరానా ప్రకటించింది. కానీ పంజాబ్ ప్రభుత్వం ఇప్పటి వరకు(శనివారం నాటికి) ఎలాంటి రివార్డ్స్ ప్రకటించలేదు. ఉమా ఛెత్రికి అస్సాం ప్రభుత్వం రూ. 10 లక్షల క్యాష్ ప్రైజ్‌ను బహుకరించింది.అరుంధతి రెడ్డి(తెలంగాణ), షెఫాలీ వర్మ (హర్యానా), దీప్తి శర్మ(ఉత్తరప్రదేశ్), రిచా ఘోష్(పశ్చిమ బెంగాల్), హర్లీన్ డియోల్(పంజాబ్)లకు ఇప్పటి వరకు(శనివారం నాటికి) ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి క్యాష్ రివార్డ్స్ ప్రకటించలేదు. కేవలం సత్కారాలతో సరిపెట్టారు. రిచా ఘోష్‌కు మాత్రం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ గోల్డెన్ బ్యాట్‌తో పాటు బాల్‌ను బహుమతిగా అందజేసింది.






## త్యాగాలు చేసిన వారికే గౌరవం..

## భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్

నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాను ఓడించి టీమిండియా తొలిసారిగా ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ చారిత్రక విజయాన్ని సాధించిన తర్వాత, జట్టు సభ్యులు దిగ్గజ మాజీ క్రికెటర్లు మిథాలీ రాజ్, ఝులన్ గోస్వామిలకు ట్రోఫీని అందించి అద్భుతంగా వేడుక చేసుకున్నారు. ఈ భావోద్వేగ ఘట్టంపై భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మొదటిసారిగా స్పందించారు. నవంబర్ 2 న డీవై పాటిల్ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ ముగియగానే, దీప్తి శర్మ బౌలింగ్‌లో నాడిన్ డి క్లెర్క్ క్యాచ్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ అందుకోగానే, భారత మహిళల జట్టు చారిత్రక విజయం నమోదు చేసింది. భారత్ తొలిసారిగా ప్రపంచకప్‌ను గెలుచుకోవడంతో స్టేడియం మొత్తం అభిమానుల జయధ్వానాలతో దద్దరిల్లిపోయింది. ట్రోఫీని అందుకున్న వెంటనే, హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని జట్టు తమ విజయాన్ని వారికి ముందు వచ్చిన, భారత మహిళా క్రికెట్ కోసం ఎంతో కృషి చేసిన మిథాలీ రాజ్, ఝులన్ గోస్వామి, అంజుమ్ చోప్రా వంటి మాజీ ఆటగాళ్లకు అంకితం చేసింది. ఈ గౌరవ సన్మానం గురించి హర్మన్‌ప్రీత్ కౌర్ మొదటిసారిగా ఐసీసీ రివ్యూ ప్లాట్‌ఫామ్‌పై స్పందించారు. ఈ చర్య వెనుక గల ఉద్దేశాన్ని ఆమె వివరించారు. "గతంలో కష్టపడి, పోరాడిన వారందరినీ మేము కేవలం గౌరవించాలని అనుకున్నాము. అనేక కష్టాలను ఎదుర్కొని, మహిళల క్రికెట్‌ను ఈ స్థాయికి తీసుకురావడంలో కృషి చేసిన వారిని మేము గుర్తించాలనుకున్నాము." అని హర్మన్‌ప్రీత్ తెలిపారు. అంతకుముందు ప్రపంచకప్‌లో ఓడిపోయినప్పుడు తాము చాలా బాధపడ్డామని, ముఖ్యంగా అది ఝులన్ దీ, మిథాలీ దీలకు చివరి ప్రపంచకప్ కావడంతో వారి కోసం గెలవలేకపోయామని తానూ, స్మృతి మంధాన కూర్చుని చర్చించుకున్నట్లు ఆమె గుర్తు చేసుకున్నారు.




## ఈ ఒక్క మ్యాచ్‌లో రెండు సెంచరీలు

## ధ్రువ్ జురెల్ సంచలన ఇన్నింగ్స్

### సౌతాఫ్రికా ముందు భారీ టార్గెట్

భారత్ ఏ, సౌతాఫ్రికా ఏ జట్ల మధ్య బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో యువ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ సంచలనం సృష్టించాడు. ఈ ఒక్క మ్యాచ్‌లోనే అతను ఏకంగా రెండు సెంచరీలు చేసి, టీమిండియా మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాడు. జట్టు కష్టాల్లో ఉన్న ప్రతిసారీ అద్భుత ప్రదర్శన చేసిన ధ్రువ్ జురెల్, రాబోయే సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు సెలక్ట్ చేసే విషయంలో తన వాదనను బలంగా వినిపించడమే కాక టీమ్‌లోని కొన్ని స్థానాలకు పెద్ద ముప్పుగా మారాడు.






## ఆటగాళ్ల అద్భుతమైన ప్రదర్శనతో ఈ విజయం

సమష్టి ప్రదర్శనతోనే ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌ను కైవసం చేసుకున్నామని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. టీ20 ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌతాఫ్రికా వంటి బలమైన జట్లతో ఆడటం మెగా టోర్నీకి గొప్ప సన్నాహకంగా మారుతుందని తెలిపాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగా శనివారం జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది.దాంతో ఈ సిరీస్‌ను 2-1తో టీమిండియా కైవసం చేసుకుంది. వర్షం కారణంగా ఈ ఐదు టీ20ల సిరీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌గా మారిపోయింది. తొలి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ విజయానంతరం మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. తమ ఆటగాళ్ల అద్భుతమైన ప్రదర్శనతో ఈ విజయం సాధ్యమైందని తెలిపాడు.'కాన్‌బెర్రాలో జరిగిన తొలి మ్యాచ్ కూడా పూర్తవ్వాలని కోరుకున్నాం. కానీ వర్షం మన నియంత్రణలో లేని విషయం. ఈ సిరీస్‌లో మా ఆటగాళ్లంతా సహకరించిన తీరు, ముఖ్యంగా 0-1తో వెనుకంజలో నిలిచిన స్థితి నుంచి మేం పుంజుకున్న విధానం అద్భుతం. ఈ గెలుపు క్రెడిట్ ఆటగాళ్లదే. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో మాకు ఇది గొప్ప సిరీస్. పేసర్లు, స్పిన్నర్లు అద్భుతంగా రాణించారు. బుమ్రా-అర్ష్‌దీప్ సింగ్‌లది చాలా ప్రమాదకరమైన కాంబినేషన్.అక్షర్, వరుణ్ కూడా తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. గత మ్యాచ్‌లో వాషింగ్టన్ సుందర్ కూడా రాణించాడు. మా ఆటగాళ్లంతా ఇప్పటికే చాలా టీ20 క్రికెట్ ఆడారు. జట్టు కోసం ఏమైనా చేయగలరు. జట్టులోని ఆటగాళ్లంతా అద్భుతంగా రాణిస్తున్నందున తుది జట్టు ఎంపిక స్వీట్ హెడెక్ మారింది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ వంటి మూడు బలమైన జట్లతో ఆడటం.. ప్రపంచకప్ టోర్నీకి గొప్ప సన్నాహకంగా ఉంటుంది.ఇటీవల భారత మహిళల జట్టు ప్రపంచకప్ గెలిచినప్పుడు వారికి అసాధారణమైన ప్రేక్షకాదరణ లభించింది. సొంతగడ్డపై ఆడుతున్నప్పుడు సహజంగానే చాలా ఒత్తిడి ఉంటుంది.

